# సంగీత
# జయంతజయపాలము

ఐదంకముల నాటకము

10వ కూర్పు 2000

పబ్లిషర్సు
కర్రా అచ్చయ్య అండ్ సన్సు
రాజమండ్రి.

శ్రీ లలితా ప్రెస్‌నందు ముద్రితము.
రాజమహేంద్రవరము.
1933





[వెల రు 0—8—0

B

# ఈనాటకమున వచ్చు పాత్రలు

—♦ పురుషులు ♦—

జయంతుఁడు—కళ్యాణపురాధీశ్వరుని కుమారుఁడు

జయపాలుఁడు—జయంతుని మిత్రుఁడు

చిత్రకేతుఁడు—పాంచాలపురాధీశ్వరుఁడు

వీరసేనుఁడు—చిత్రకేతుని కుమారుఁడు

జయశర్మ—చిత్రకేతుని మంత్రి

వెంకఁడు—ప్రభావతియొక్క విటకాఁడు

—♦ స్త్రీలు ♦—

చారుమతి—జయపాలుని భార్య

నర్మద—చారుమతి చెలికత్తె

ప్రభావతి—జయంతుని భార్య

మోహిని—కళ్యాణపురమునన్నున్న వేశ్య



# సంగీత జయంత జయపాలము

నాంది

చ. సుమతులఁ బుణ్యమూర్తులను • సూనృతవాదుల దేశభక్తులన్
విమలుల సత్కృపాకరుల • వేడ్కఁ [illegible] రగ నెప్డు బ్రోవుచున్
కుమతుల శిక్షసేయుచు న - తులితలీల జగంబు నేలు శ్రీ
రమణుడు సర్వసద్గుణ వి • రాజితుఁ [illegible]లు మనుఁగాక సన్మలన్.

సూత్ర—(నాంద్యంతమున అతిథిని గాంచి) ఏలె? నటీ! నీ యలంకారము పూర్తియైనదో లేకనాతి యింకనున్న?

నటి—(ప్రవేశించి) నాథా! వచ్చితిని. నగలు శృంగారించుకొనుటలో నొక్కింత యాలస్యమైనది. క్షమింపుడు.

సూత్ర—నీకును నీ వచ్చినట్టిదా ఆహా! కాంతలెంతయు నాథులలోఁ బహుమతిని.

నటి—నాథా! నాయపరాధంబును క్షమింపుడు.

సూత్ర—రమణీమణీ! నిన్ననేమి. ఈ కలికాలంబునఁ గాంత లెల్లుంజీరో తెలియునుగదా.

సీ. బొట్టు మోటంచును • బొట్టు పెట్టుమానిరి
భావమును [illegible] • [illegible]నారు
పతిసేవ విడనాడి • పరిపూర్ణ [illegible] వీరు
ప్రహ్లాద [illegible] • [illegible]టారు
మానాభిమానంబు • [illegible]
నారు [illegible] • నాయ[illegible]

పరపురుషుని కేరఁ ♦ బ్రాణేశ్వరుని జంపు

బింబోష్ఠులెందఱో ♦ వెలసినారు

తే. గీ. ఘాత లెంతకై నను జాలఁ ♦ గలరు సుమ్మి

యేమిచెప్పుదు మఱియింక ♦ నెన్నికలవొ

వారిభాసంబు దెలియంగ ♦ వశముగాదు

కామినీ ! యిదియంతయు ♦ గాలమహిమ.

నటి—మీరెప్పుడును సేదోపేరుగ నిట్లుపల్కుచునే యుందురు. దీనికేమిగాని ప్రస్తుతకార్యము సెలవీయగోరెద.

సూత్రి—రమణీ! ఈ సభ్యులు మన నాటకప్రదర్శనంబునకై చాతకంబులు మేఘంబునకై యెదురుచూచుభంగి వేచియున్నారు.

నటి—ఏనాటకంబు ప్రదర్శింపఁ దలంచితి?

సూత్రి—జయంతి యను పేరుగల నొక నూతన నాటకంబు.

నటి—తెలిసినది. ఇంతేకదా యొకరాజకుమారి విటకానిపై వలచే భర్తను జంపును.

సూత్రి—అవును.

నటి—మనోహరా! గ్రంథకర్త నామం బెద్దియో వచించితి కారు.

సూత్రి—దీనితోనేమి పనియున్నది?

ఉ. కవియెవ్వఁడైన నేమి యను ♦ గ్రంథప్రయోజన మేమియున్నదో

కవులందెల్ల వచ్చు ♦ గింపుగ ఖ్యాతిని సెందుచున్న స

త్కవులకు భక్తిమీఱగ ము ♦ మ్మడి మున పేరనుచేసి భూమిలోఁ

గవనమువల్ల నేర్చిన య ♦ ఖండమనీషి రచించె సుందరీ.

నటి—మీమాటలె గూఢార్థంబుగఁ జెప్పుదురు నేఁగనుగొంటి. ఇంక మనమేల ప్రసంగసంబంధమైన ప్రయత్నంబు చేయుదుము.

[ఇద్దరు నిష్క్రమించుచున్నారు.]

ప్రస్తావన.



# సంగీత
# జయంతజయపాలము

ప్రథమాంకము.

[ఉద్యానవనము—జయంతుడు, జయపాలుడు ప్రవేశించుచున్నారు]

(1) పాట—జయపాలుడు ప్రమదావనవర్ణనము

బేహాగ్ రాగము—రూపకము.

ఈప్రమదావనంబతియామోదంబై । దండంబును చిగురించుచున్నది॥

ఈశుకపికశారి కాగీతికామనోహరమై । సంఫుల్లప్రసవ సుగంధబంధురంబై ।సకలాహ్లాదకరంబై ।సంతోషము గొల్పుచుండెనీప్రమదావనంబతి॥

అల్లిబిల్లిగనల్లిన । వల్లరులనికుంజములను । సల్లలితామోదంబున । సఖులగూడివిహరింపగ॥ యీప్రమదావనం॥

జయం—సీ. కుసుమాలిమురిపెంప ♦ రసహాసమొత్తుచి
త్తితచూపుచెదు షట్ప ♦ దప్రకరము
ఎలమావి చిగురుల ♦ నింపాగ భక్షించు
పికరాజసత్కుల ♦ విలసితంబు
జలకేళిదర్పితో ♦ త్సాహహంసీగణ
…ల్లాసినీ… ♦ పాటవంబు
…ఫలభార ♦ …భాసిత
సంచారిశారికా ♦ సముదయంబు

తే. గీ. గలిగి వివిధచిత్రగతులఁ ♦ దెలుగుచుండు
నివ్వనంబు నిప్పుడో ♦ క్కింతికాంత!
మాగి విహరించి మనకు సౌ ♦ ఖ్యంబుగూర్చు
కొంచుమో పాణిగ్రహోత్సవ యా ♦ నందమొసఁగ.

జయపా—మిత్రమా!

తే. గీ. కుసుమఫలవితానంబులు ♦ కోమలుమిగిలె
నందనోద్యానమునఁ గనా ♦ నందమొసఁగె
నిందువిహరింతు కతమున ♦ యించిపదప
గృహముఁజేరంగఁ బోదము ♦ కీర్తిసాంద్ర

జయం—మిత్రమా! నీయిచ్చవచ్చిన ట్లాచరింతుము. అదిగో ఆకాసారంబున కేఁగి యచ్చట నొకింతవిశ్రమించి వృక్షంబులనుండివచ్చు మందమారుత సౌఖ్యంబును గాంచుదము. (కాసారముఁజేరుచున్నారు)

జయపా—మిత్రమా! స్నేహమునను మించిన పవిత్రవస్తు వీజగంబున లేదుగదా! అట్టియమూల్యరత్నమును గుఱించి నుడువ నవసరంబు గాదు. మనమైత్రికి భంగమురాకుండ మనమెంతయో ప్రయత్నముచేసితిమిగదా. దానఁ బ్రతిపాదనఁజేయుట లేదు.

జయం—సఖా! ఇట్టివిషయములవలన నగుకార్యముగాదు. మన మైత్రిని బురహరుఁడువచ్చి భంగపఱచి ప్రయత్నించినను బాయువారము కాము. ఇది యాచంద్రతారకంబుగ వెలుఁగునదే. నీమనంబున నేమున్నదో మాత్రము నాకుఁ దెలియదు.

జయపా—తే. గీ. కలుములీనెడు మిత్ర నీకగ్గలమ్ము ♦ గుణవతిమిత్ర
అర్థ నిన్నఁ జేసెదమిత్ర ♦ నట్టిదే
నిమ్ము రాజువై మా దూషిత ♦ నీమనోగతి
మైత్రి కేమిభంగ మలరదు ♦ మాన్యచరిత.

జయం—అదియే నాకుఁ గావలసినది.

(తెరలోఁ బాట వినిపించుచున్నది)

జయం—ఆ మృదుతర కంఠస్వర సౌస్వర్యము చూచితివా? ఏమిగానము!

సీ. వాణీమహాసతి ♦ వాయించువీణార
వ మిదియంచు భ్రా ♦ మమునఁ దోఁప
సంగీతరసమిట్లు ♦ గంగాప్రవాహమై
పారుచున్నదటంచు ♦ మదినిఁ దోఁప
హరిభక్తి యీరీతి ♦ నవతారమెత్తెనా
యనగ వినఁదగు దారి ♦ కాత్మఁదోఁప
కోకిలారవమిట్టి ♦ ప్రాకటంబుగనంచు
చిత్తంబునందు న ♦ చ్చెరువుపుట్ట

తే. గీ. సరసమై తనరాశి తన ♦ సర్వమునెత్తి
పాటఁబాడుచు నిప్పుడీ ♦ బాటనచ్చు
చుండె గాంచినావె! మిగుల ♦ చోద్యముగను
నందముల కిమ్మయై యొప్పు ♦ మందయాన

(పరికించి) అదిగో! పాటబాడుటయేకాదు.

చ. అడుగులు మెల్లగానిడుచు ♦ నట్టిటుఁజూచుచు నోరచూపు సో
పడర; పరీక్షచేయుచును ♦ భవ్యవనంబును; పాటఁబాడుచుం
వడివడిఁ బూలఁగోయుచు ను ♦ ర్వసతీమణి సుందరత్వముం
లవి బురిడింగాదగిన ♦ నాతినిఁ జూచితివే హితోత్తమా.

తే. గీ. తరుణిశరీర సౌందర్య ♦ తతులు ఘనము
నల్లెడలనాక్రమించి యి ♦ ద్దెంతశోభ
గలుగఁజేయుచు నుండెనో ♦ కాంచినావె
దివ్యలావణ్యసీమ స ♦ తీలలామ!

(మోహిని ప్రవేశించుచున్నది.)

మోహిని—(స్వగతము)

(2) సాంగు—మోహిని—జ [illegible]రాగము-త్రిశ్రజాతి

1 నాసాటిమాయదారి। నాసాటితంత్రికారి।కాంచినా రెభువిని కామి నులయందుమీరు ।

లేనిపోని ప్రేమచూపి । [illegible] మాన[illegible]నమ్మెల్లగొ ని । మసిపూసి[illegible]దాన ॥నాసాటిమాయదారి॥

2 తంత్రములచ్చ[illegible] । [illegible]ముచు । సూత్రము బట్టినాను । [illegible] ॥నాసాటిమాయ॥

సీ. మాయమంత్రము [illegible] ♦ [illegible]

[illegible] ♦ [illegible]యుదాన

[illegible] ♦ [illegible] న చించి

[illegible] ♦ [illegible]దాన

లేనట్టి పోరు గల్పించి ♦ జనులు [illegible]

[illegible] ♦ [illegible]

కన్నుల[illegible]మలజూపి ♦ [illegible] గను

[illegible]రుల ♦ [illegible]లుగ

తే. గీ. నిరియునదియుంచు [illegible] ♦ [illegible]

చేయఁగాఁగల [illegible] ♦ [illegible]లువుమీరు

తోడివేశ్యలు నన్ను [illegible] ♦ [illegible]

మూనిసేవించుచుండగ ♦ [illegible]

మహారాజుగారు నన్ను బిలిపించి జయంత జయపాలుర మైత్రికి నెట్లయిన భంగముగలిగింపుమని యానతిచ్చితిరి కదా. ఇప్పుడా కార్యంబునందు నే నేమరక ప్రయత్నించవలెను (జయంత జయపాలురఁ జూచి) ఇదుగో వాడొక్కడనే తటస్థించినాడు.

జయం—(మోహినినిజూచి) మిత్రమా! తరుణీమణినిప్పుడు కరవుదీరఁజూడనచ్చును చూడుము.

చ. కమలభవుండు వేడ్కజేర ♦ కాలము ఘోరతపంబుజేసి, యీ
కమలముఖిన్ సృజించెనటు ♦ గానియెడన్ మదినెంచిచూడఁగా
విమలమృదుత్వముక్ సొగసు ♦ వేడ్కలువిండిచెమాపుగోపులున్
సుమహితదేహసౌష్ఠవము ♦ శోభిలుచెట్టులు పాగమిత్రమా.

భళిరా! ఈయింపుముఖి సుందరవదనారవింద సందర్శనంబునఁ జేసి నాజన్మము పావనంబైనది. ఇట్టితరుణీశిరోమణిం గూడని నాజన్మమేల? సఖా! ఈమెయెవ్వరో యరయుదమా?

జయపా—అరయనవసరములేదు. ఇది మన పురంబుననుండు వేశ్యయే.

జయం—అట్లయినచో నేటిరేయి దీనిగృహంబునకు మనము బోవచ్చును.

జయపా—

చ. హరహర యెంతమాట హితు ♦ డాయిటులాడగనెట్లుతోఁచెనో
పరవనితన్ రమించుటలు ♦ భాగ్యమె శ్రేయముసంప్రదాయమే
స్థిరతర కీర్తినోపుద ♦ చెల్వగనవ్వరె చూచువారలన్
నిరతముమానసంబునను ♦ నీరజనేత్రియుఁ గుందుమండదే.

జయం—నీవని న్నట్టిమె పరవనిత కాదుకదా. వేశ్యయేకదా. కావున నేటిరేయి నాకోరికం దీర్చుకొందు.

జయపా—మిత్రమా!

తే. గీ. ఎవఁడు ధనమీయ నాతఁడే ♦ ధవుడటంచు
వలపుఁ జూపించుచుండి ద్ర ♦ వ్యంబు గొందు
రెప్పుడు నిజమైనప్రేముడే ♦ దింతయైన
మాయలకు లంజలకొలంబు ♦ మాతృగృహము.

తే. గీ. ధనమునిచ్చిన నెపుడు ము ♦ దంబుగూర్చు
ధనమునీయంగలేకున్న ♦ దరలఁజేయు
కంచుకాగడఁ బెదకిన ♦ గరుణలేదు
వివిధకు గుణగణోపేత ♦ వేశ్యమాత.

వేశ్యాంగనలపొందు హేయభాజనంబని నీకుమాత్రము తెలియదా? తెలిసియుండియు నిట్లేల యజ్ఞానాబ్ధిలోఁ బడెదవు.

జయం——సఖా! అనేకమందయానలఁ దిలకించితినిగాని యీ యందచందంబులుగల సుందరాంగి నెందును వీక్షించి యుండలేదు. ఇక్కాంతామణిం జూచినయంతనే మారుండు నాపై శరంబులఁ బరుప సాగెను.

జయపా——పెద్దలచే హేయంబుగఁ జూడబడుచున్న యీవేశ్య పొందు నభిలషించుచున్న నిన్నేమని వారింపగలను. చాలుఁజాలు. ఇంక నీవాసంగతి గట్టిపెట్టుము.

మోహిని——(స్వగతము) అదిగో! రాజకుమారుండును, నతని సఖుండును నేదియో సంభాషించుచున్నారు. ఇప్పుడు నేనొక చిత్రము జేసి యాపిదప నేమగునో యీ ప్రాంతంబునందుండి వీక్షించెదను. (మంత్రికుమారుం జూచి చేసైగఁజేయుచున్నది.)

జయం——మిత్రమా! నిన్నేటికో యవ్వారాంగన పిలుచుచున్నది. ఒక్కసారి బోయిరమ్ము.

జయపా——(వేశ్యను సమీపించుచున్నాఁడు.)

మోహి——(మంత్రికుమారుంజూచి) మంత్రికుమారా! వచ్చితివా? ఇటురమ్ము నీకొకరహస్యంబుజెప్పెదను. (అని చెవిలో నేదియో చెప్పి నిష్క్రమించుచున్నది)

జయ——ఛీ! కులటా! ఆఁడుదానవు కాఁబట్టి బ్రతికిపోతివి, (అని జయంతుని సమీపించుచున్నాఁడు.)

జయం—(జయపాలు నవలోకించి) సఖా! నిన్నా వారాంగన యెందులకుం బిల్చె?

జయపా—ఏమియులేదు. ఏదో రహస్యము చెప్పెదనని చెవిలో "వడ్లగింజలో బియ్యపుగింజ" యని పలికి తనదారిని బోయెను.

జయం—ఏమీ! అట్లని చెప్పిపోయెనుగా! వంచనజేయు పలుకు లెప్పుడు నేర్చుకొంటివి?

(3) సాంగు—జయంతజయపాలుర కైలాగు మోహన-రూపకము

1 జయపా॥ దైవసాక్షినామాట యథార్థమునుమినమ్మమీ॥దైవ
ఈవేశ్యలమాయమట। లిల్లీల మోసగించుమీ॥ దైవసా

2 జయం॥ చాలుచాలుచలుపుడవని। చాలమోసపోయితి॥చాలు॥
పిలచివడ్లగింజలోని బియ్యమంచు జెప్పనా॥చాలుచాలు॥

3 జయపా॥ అనృతమాడువాడగాను। అనలసాక్షిగనేను।మనసు
కలతపరచిమనల। మైత్రిచెరుప। జెప్పనా ॥దైవసా॥

4 జయం॥ నాకుదెలుపనిచ్చలేక। సాకుపన్నినావుగా। రాకనా
దుచెల్మికిని చిరాకుగలైనాకిక ॥చాలుచాలు॥

జయపా—నీపాదసాక్షిగ నిక్కంబుబల్కితిని. ఇందసత్యమెంత మాత్రమునులేదు. అనుంగుసఖా! నాసంగతినీ వెఱింగియు నిట్లేల పల్కెదవు?

జయం—ఓరీ! జడమతీ! నీసంగతి నెఱుంగక మోసపోతిని. ఆహా ఎంత టక్కుటమారవిద్యలునేర్చితివి? నేనభిలషించిన యారమణింగూ డలంచి యాకాంతతో నెగ్గిమోసుభాషించి నాయెడ్ల ననృతంబులు బల్కుచుంటివా?

తే. గీ. బాల్యమిత్రుఁడనంచు నా•ప్రాణసునిగ
దలఁచితినిగాని యీరీతి • దలఁపలేదు

భళిర గనుగొంటినేఁడు నీ ♦ మైత్రిమహిమ
చాలుజాలింక నిదె నమస్కారమయ్య.

జయ—(తనలో) అక్కటా! ఆటక్కులాడి యెంతగార్యంబు చేసెను? ఎన్నడును నాయందు నిందవేయని ప్రాణసఖుండు నేడిట్లు బలుకసాగెను. ఇప్పుడేమిచెప్పుదును? (ప్రకాశముగా)

ఉ. తల్లినిగోరినట్లుసుమి ♦ తథ్యముబల్కుచు నుంటివిప్పుడు
త్వుల్లసరోజనేత్రి రతి ♦ బొందఁదలంచిన వాఁడనేని నా
యుల్లమసత్యముల్ బలుక ♦ నొప్పదు నీకడ, నీవెరుంగవే
సల్లలిత ప్రతాపగుణ ♦ సాగర నీవిట్లులాడఁ బాడియే?

జయం—ఈమాటలకేమిలెమ్ము ఎంతటివారైనను నిట్టి సమయంబుల దనృతంబులాడి తీరుదురు. అహా! చిన్నతనంబునుండియు నిన్ను నమ్మి పోసమోతిని.

తే. గీ. పాముసకుఁ బాలువోయుచు ♦ భవ్యమతిని
పెంచి పెద్దదానిగఁజేయ ♦ నంచితముగఁ
గరుణబూనక కఱచెడి ♦ కరణిగాఁక
నొప్పుచున్నది నీచేష్ట ♦ మద్విధుందు

జయపా—(తనలో) ఆహా! ఇప్పుడేమందు. అయ్యో! ప్రాణపదంబగు సఖుండు నన్ను నిష్కారణంబుగ నిందించుచున్నాడు. కట్టా! ఏమిచేయుదును? (ప్రకాశముగా)

తే. గీ. లేదు నాయందుదోషంబు ♦ లేదులేదు
ఎపుడు మోసంబుచేయంగ ♦ నెంచలేదు
అనృతమాడంగఁ దలఁపలే ♦ దాత్మయందుఁ
గరుణఁ జేబట్టిరక్షింపు ♦ వరసఖుండ

మిత్రమా! బాల్యంబాదిగ నెన్నఁడును నీతో ననత్యమాడక నా ప్రాణములకన్న నిన్నెక్కుడుగఁ బ్రేమించుచు సంసారమునైనను సరకుగొనక

సీతోడిదెలోకంబని చరించుచున్న నన్నీరీతిఁబలుక న్యాయమా?

జయం—చాలుఁజాలు ఇక ననవసరప్రసంగముచేయఁబోకుము.

ఉ. చాలునుజాలు స్నేహితపు ♦ సంగతులన్ గనుగొంటి జక్కఁగా
బేలతనంబుగాని యవి ♦ వేషన్నై చరియించినాఁడ నీ
లీలను మైత్రి; చిత్రమగు ♦ లీలల వంచనచేతువం చునో
బాలిశ! యెంచలేదెపుడు ♦ భావమునందున వేయునేటికిన్,

ఇఁక మారుపలుకక గృహంబునకుఁబొమ్ము. నామిత్రత్వమును నేటి నుండిమరచిపొమ్ము.

జయపా—సఖా! ఎంతకర్ణకఠోరములగుపల్కులబల్కుచుంటివి

మ. అకటా నన్నిటులాడ పాడియగునా । హా! మిత్ర! యేమందు? న
య్యకలంకాత్ముని పాదసాక్షిగను నా । యందెప్డు దోషంబు లే
దొకయింతేనియుఁ జెల్లునే యిటులుకో । పోద్యోగముంబూనఁగా
నిఁక నేనేడకుఁబోదు దిక్కెవరు నీ । వేకాక భూమండలిన్.

జయం—

మ. బ్రతిమాలన్ బని లేదు నేను వినుమా । పల్మాటలిం కేల, ని
శ్చితముల్ జెల్పితినీదుస్నేహమికగాం । క్షింపంగఁ జిత్తంబు, స
మ్మతినిం బూనదికేమిచేసెదను బో । మ్మా వేగ నన్వీడి, సు
స్థితసౌఖ్యంబును జెందు వారవనితల్ । జెల్వొందఁగాఁగూడుచుండుమీ.

జయపా—హరహరా! ఎట్టిమాటలాడుచుంటివి. నిన్నుబాసి నేనెందుపోగలను. మిత్రమా! నామనంబు బరిశోధించుట కిట్టులాడుచుంటివా లేక నాకర్మఫలం బిటులుండెనా. నిన్నువిడనాడి త్రుటికాలంబైనను జీవంబులతో మనగలనా? సీతాపతిపైన నేనెప్పుడును ద్రోహంబు నలుపలేను. అట్టిదేదైన నుండెనేని గర్హింపుము.

జయం—(స్వగతము) ఈ దురాత్ముఁడు నన్నిపుడెంతమోసము చేసినాఁడో. ఈతనిస్నేహంబున మునిగి నేను సంసారసుఖంబులు గూడ

మఱచియుంటిని. ఇంకనేను నేటిదినంబున మాతండ్రిగారి సెలవుగైకొని మాయత్తవారింటికేగి జాయందిలకించెద.

జయపా—స్నేహితుఁడా! నాప్రార్థనమంగీకరింపవా.

జయం—ఇంక నీవాసంగతి దలపెట్టకుము [అని నిష్క్రమించుచున్నాఁడు]

[4] సాంగు—జయపాలుఁడు కీల్వారాగము—ఆదితాళము.

1 ఎంతచేసెనీవేశ్యతా । మంతనమున మామైత్రిచెరచెనయ్యో॥ఎం
పిలచినవడ్లగింజలోననున్నది । బియ్యపుగింజనిపలికె। నాచెలువుఁడి
ట్టిమాటనమ్మకెంతయు। నలిగినన్ను బోనడచె।యీయలఘుచింత
తనొప్పుచాటిబ్రతుకుదు । వననిలోన హాశౌరీ । గిరిధారీ యేదా
రీ। దనుజారీ॥ ఎంతచేసెనీవేశ్య॥

2 ధరణిలోన వేశ్యకాంతలెంతటి। తంత్రమైనబన్నుదురు। శరధివారి
చేట చెరగనేర్తురు విరతురావమోత్రికాల । యీసరసి జాండము
బంతులట్లుకొని చక్కగనాడెడువారు। మననీరు। ధననారు। లిల
పా॥ యెంతచేసెవేశ్య॥ యెంతచేసె॥


జయపా—అక్కటకటా! ఆమాయలాడి యెంతచేసినది. దానిమూలంబునగదా మాస్నేహము భంగమైనది. అయ్యయ్యో! తృటికాలంబైనను నన్ను బాసియెఱుంగని మిత్రుండు నన్నుబాసె. హా! దైవమా! నాకిట్టిచింతగూర్ప నీకు న్యాయమా. (యించుక యూరకుండి) స్నేహంబునకు మించిన వస్తువు మఱియొకండు లేదుకదా. ప్రాణమిత్రుండగు జయంతుఁడేనామైత్రి వలదనినిరాకరించినప్పుడు నేనీపురంబున నుండ నేల? సన్న్యాసివేషంబు ధరియించి నాయిచ్చవచ్చిన స్థలంబులందుఁ జరించుచుఁ గాలంబు గడపెదను. [నిష్క్రమించుచున్నాఁడు]


[వెంటనే మోహిని ప్రవేశించుచున్నది]

మోహిని—(స్వగతము) నాతంత్రము బాగుగా ఫలించినది. వీరిరువురిమయిత్రికిని భంగముకలిగినది. అవుచు భంగము కలుగ కేమగును. నేనుచేపట్టిన కార్యము మరియొకతీరున జరుగునా. ఇంక నేనీదింగతి రాజుగారికిం దెలిపి బహుమతిం గొనియెద.

[నిష్క్రమించుచున్నది]

ఇది ప్రథమాంకము.





# సంగీత
# జయంతజయపాలము

ద్వితీయాంకము.

---

పాంచాలపురము.

(పరిభావతి—సౌధము)

(5) సాంగు—జయపాలుడు కళ్యాణిరాగము-రూపకము.

1 పాలసీళ్ళబోలుచెల్మి ॥పాడువశౌరుగా॥ దైవవిధిని॥ పాల॥ ఏల బ్రతుకుసఖునిబాసి । యెందుజొచ్చెదా । కష్టినగుచు॥ పాల॥

2 మాయదారి పాడువేశ్య । మాటనెల్లగా॥ మాయెడలను ॥మా॥ మాయవసీపుత్రుడు । దాయయయ్యెగా॥ ఏమిసేతు॥ పాల॥

జయపా—[సన్యాసి వేషముతోఁ బ్రవేశించి] ఆహా! కాలమంతయు నొక్కతీరునఁగడప నెవ్వారికినిఁ దరంబుకాదుగదా. తృటిలోనేమి సంభవించునో యెవ్వఁడు నెరుఁగలేడు. బాల్యమునుండియు నెన్నఁడును నెడబాయని మామిత్రత్వమునకు భంగముగలిగినది. ఆహా! మిత్రునిపైఁబ్రేమ యెంతచేసినది. సన్యాసివేషమునగూడ వేయించినది (పరికించి) ఇదియేకదా. నామిత్రుఁడగు జయంతుని భార్యగృహము. అతనిపైనుండు ప్రేమమును వీడలేక యత్తవారింటి కరుదెంచునతని కెరుకలేకుండ వెంటబడి వచ్చితిని- ఇప్పుడు నేనేమిసేయుదు? (కొంచుకయూరకుండి) చేయుటకేమున్నది- ఈయనగుప్తె బరుఁడెదను-(అనిపండుకొని)

మ॥ సతతంబుక్ ఘనమైత్రి పెంపెసగ మేల్ ♦ శయ్యాతలబందుచ
క్షితిపాలాత్మజుతోడఁ బండుకొనుచుక్ ♦ జెలొవ్వందు నేనిప్పుడా

హితునిన్ బ్రేమను వీడలేక యకటా యీరీతి నన్నొప్పెఁ బంచితిగా
స్థితికేమందును జెప్పఁ గాదగుఁ గదో ♦ స్నేహానుబంధంబుసన్.

ఎన్నటికైనను స్నేహితునితోఁ గలసి సంభాషించు భాగ్యంబబ్బునా, ఆభాగ్యంబులేకపోయినను నాతని ముఖకమలసందర్శనంబుచే తనయుదు నామనస్సు మొకరీతి సంతసించును. (క్షణ మూరకుండి) ఆహా! నిద్రపోవునప్పుడు నాకన్నదిగదా. నిలుచున్నను, గూరుచున్నను, మేల్కొనియున్నను, శయనించుచుండినను, మిత్రుని సంభాషణయే వినఁబడినట్లాయెను. (జయంతునుద్దేశించి)

క. నడచితినే నీమాటల
కిసుమైనఁ దాఁటి యెప్పు ♦ డతిహార్దమునన్
ముడిచితినే పరధనముల
విడనాడఁగ నేటికయ్య ♦ వీరచరిత్రా.

ఇంతకును మనమైత్రిని భంగముచేయుట కావారంగనే ముఖ్యకారణము. (మోహినినుద్దేశించి)

తే. గీ. పరఁగ జనుషాప్తతముంగుల ♦ భవ్యమైత్రి
లతను ద్రుంపఁజేయుటకునై ♦ క్షితిని ముదము
బుట్టికను బొందియుండెడి గా ♦ ఖోలుసకట
నిక్కముగఁజూడ నీమోహి ♦ నీజగంబు.

(జయంతునుద్దేశించి) సఖా! జయంతా! పరిపూర్ణజ్ఞానసంపన్నుఁడవగు నీవుకూడ నజ్ఞానాబ్ధిలోఁ బడితివే. నాపల్కులనించుకయు నమ్మకపోతివి. అక్కటా! నామైత్రివిడిచితివి. (అంతలోఁ దలుపుదీయు చప్పుడు వినవచ్చును)

జయపా—(తలుపులుచప్పుడువిని) తలుపుచప్పుడగుచున్నది. ఎవరైన నివతలకు వచ్చుచుండిరేకాబోలు. ఇచ్చట శయనించియున్న

నన్నుజూచి యేమియు ననరు కదా. సన్యాసివేషధరుండనై యున్నన న్నెవ్వ రేమననెంతురు.

పరిభా—(తలుపు దీసికొని రాజగృహమునకు వచ్చి) ఆహా! నేఁడెం తయుఁ బ్రొద్దుపోయినది. నాథుఁడు వచ్చియుండుటచేఁగదా యిట్టు లాలస్యమైనది. ఇందుకా మేనికి యింతయాగ్రహించునో. కానిమ్ము త్వరగాఁబోయి నాథునకు నివేదించెద. లేనికష్టప్రాప్తమే యగునెంచెద.

(నడచుచున్నది)

జయపా—(పరిభావతిని విలోకించి) ఏమిది! ఆశ్చర్యముగనున్నది. ఈతరుణీమణి యెవ్వరో యొంటిగా నెక్కడికో పోవుచున్నది. (ఆలోచించి) అంతఃపురపరిచారిక కాఁబోలు. అయిన నీసర్వనిద్రయందుఁబో వనేల? నామనంబునందనుమానము జనించుచున్నది. ఎవరైననేమి? ఈమె యెక్కడికేగునో! సంశయము లేకుండ వెంటనేఁగి యుదంతం బారసెద. (అని నడచుచున్నాఁడు)

(అంత తెరవేయును)

(వేశ్యగృహము)

పరివేషము—మేడమీదనొకదు.

(తనలో ఆకసమువంకజూచి) అబ్బో ఆకాసానపిల్లలకోడివచ్చిర త్రం అపుడే! చాలపొద్దుపోయినది నాముద్దులమిఠాయి ప్రభావతిసాని ఇంకనురాకున్నదే! అయ్యో చిన్నది యిక్కడేమైవచ్చునో యికనెప్పుడు వచ్చునో యని చూడలేక నాకన్నులు పొడిచినట్లైపోయినవి. అబ్బబ్బా పానిం ఇసుగుతోందిగద! మహాహాస్యం ఓరికతెలపేదుకద! చెలిస్తే నాప్రాణాలు పోయినట్టే సందేహమా రాచోపిల్లతోపోత్తు పెట్టాలు తెత్తాడేమో ... ... ... ... ... పామునుతలచుకుంటె నాకన్నులు ... ... ... జలపడ్తాది యిరాళి యుచ్చాలాది ... ... ... పిచ్చెత్తుతాది

కరచేసాము కోట్టుభూతము కొంగరాదు. సివాలెక్కుతాయి. హూడుస్తె చదు. ఏమిచేయను మరికాని, విజానికి తలిస్తే యెదవపనికాని ఓడిపిల్లాన్ని మరోడాలకుల్లో గిపిగ్గిలేక నాంబాసి యెందరు పోకిరీలంజకొడుకులు నావంటివాళ్ళున్నారు యింతిసూనాపుణ్యంసెత ఆరాసపిల్లనాకు లబించిందికాని అందరికిలబిస్తుందా. నాపుణ్యంనాభాగ్యం. నాఅదరోట్టం మంచిదీ ఏంసెప్పుమా. యీయాలింకాలస్యంవాని. మొగుడుగసిరాలేదు గంద (ముందుచూచి) అదగో అదిగో నామిటారికత్తెనాగురువిందపూలబంతి తక్కుచూతారుచూ వస్తోంది. దాని దీవితిస్తానెజెండా నాతమాషాచూపిస్తాను.

[జయపాలుడు రహస్యముగ వెనుకనుండి వచ్చుచుండ
ప్రభావతి ప్రవేశము]

వెంకడు—అదిగో అదిగో నా రతనాలమూటవచ్చినది రాణా అయితే ప్రభావతి నేడెంత జాగేలసేసినావో చెప్పుమా?

(జయపాలుడు కొన బడియుండ దాగియుండును)

(6) సాంగు—వెంకడు—బాదుప—ఏకతాళం

1 ఓసోసిరాసపిల్ల వొచ్చేసినాడే। చూమికోవెనాదీతమూస॥ఓసిపిల్ల॥
చూచుకోవె నాదీతమూస॥ నిసిరేతిరాయికదె । నేడేలరావే ।
వసివాడినాయీయాల॥ ఓసిపిల్ల వసివాడిపోసేయీయాల॥ యి
ప్పుడేవస్తావో యికనేవస్తావో । యెదురొచ్చిచూసూతున్నానే । కా
సింకెసప్పుడైన సివాడుగంటికి । నోర్వతగ్గిపోయె ।మూపుణ్
లగిపోయె । యెప్పూలుసప్పాగిపోని ఓసిపిల్ల॥
2 యీమొహరుబ్బారాత్రో । యీరంపిల్లగొంటాను । ఏమీయింతిగాను
సేమూ। ఓసిపిల్లనేను యింకీగాను-

ముద్దులిత్తావటమ । మురిపెముతోను ౹౩ । సుద్దులాడవేమె కోభా నమురావె । ముద్దులాగపల్కవేమ । ఓపిల్ల గర్వాతిశయమాని నాతో । నెవింతప్రస్తావచ్చాదేలచిలుకా । చెప్పావేమి। ఓపాసి రావటిల్లి॥

వెంక—(పరిభావనిజూచి) అన్నలమిన్నా! నేడింతయాలస్య మైనదేమి?

జయా—(స్వగతము) ఈమెపరిభ్రాంతి చెప్పినతో తెలియకున్నది సిద్ధమాత్రము మీవలనని తెలియుచున్నది. అయినను నీమెయేమి పరిహాసరంజనమ్ముతో చూచెదను.

పరిభా—ఓయీ! మేదరనాయకా! నేటిదినంబున నాభర్తయ రుదేమిటంచేసి యాలస్యంబైనది. కావున క్షమింపుము.

జయా—(స్వగతం) హా! తెలిసినది. ఈమె తప్పక యీపురం బునేలు రాజునకుంబుత్రియు, నామిత్రుండగు జయంతునకుభార్యయు నైయున్నను "నాభర్త నేటిదినంబున వచ్చుటంచేసి యాలస్యమైనది" యనినక్కాని చెప్పుచున్నది. నేటిదినంబున నిచ్చటికివచ్చినది నా మిత్రుండేకదా.

తే॥ గీ॥ నీచ మతిసచముపాను ♦ దోంచనయ
పెట్టముగార్గమార్గంబు ♦ నేనేయ
బుద్ధిపుట్టిన మమియైన ♦ మోహా మహాహా
మొట్టవారలకయినను ♦ నెచిమాడ.

అయినను మునుపుగం దొందరపడనేల. ఇంకను ఈమెను భాషించెదను.

వెంక—ఏమి ఏమీ నిదానించి వచ్చినావా! జయంతుండేనా?

పరిభా—కాక మరెవ్వరు!

జయసా—(తనలో) ఇప్పటికి స్పష్టమయినది. ఈవరుణీజయంతుని భార్యయే. అక్కటా! ఇందుకేమిచింతింతు.

మ॥ జనసంబంధము రాట్కులంబున మహా ♦ సౌభాగ్యముఁ గాంచిదు
ర్జనదూరుండగు మాజయంతునకు భా ♦ ర్యారత్నమై చేసిచేఁ
పవిత్రల్ భక్తిమెయిన్ నిరంతరము సే ♦ వల్ సేయగానుండు, ని
వ్వనితారత్నము సిగ్గులేక యక్కటా ♦ భావ్యంబె యిట్లుండగన్.

ఆహా! పావనంబగు వంశంబునఁ గళంకముప్రాప్తించుట యిట్టివారి వలననేకదా.

క॥ ఎక్కడరాజ్యాంశము మఱి
ఎక్కడ మేదరికులంబు ♦ నింతేనియు లో
నక్కట సిగ్గుమబూనక
యుక్కున్నియ నీనిఁగూడు ♦ టేకతలంపన్.

(ప్రభావతినుద్దేశించి)

తే॥ గీ॥ నిన్ను గుణరాశిగానెంచె ♦ నీధవుండు
కులటవై యొప్పుచుంటివి ♦ కోర్కెమీర
నుభయకులంబులకీర్తికి ♦ నుర్విలోన
భంగముల్ గల్గఁజేసితె ♦ పాపచిత్త.

ఓసీ! ఛండాలి! నీవు వేశ్యవై జన్మించుటకు మారుగా సుక్షత్రియకాంతవయి పుట్టితివి నీమూలంబున నెంతమందికి దుర్యశంబు సంభవించునో యెరుంగలేకపోతివి.

వెంక—నీభర్తయే వచ్చిన నీవు నాకడకు రాకుము. నీదారినీది నాదారినాది వేగిపొమ్ము.

ప్రభా—నిన్ను నమ్మియున్న నన్నుఁ దెచ్చి మాపురంబుఁ జూపినావయ్యా. నీచేనాకు బ్రాప్తించు మహా సంతోషమిదేమంటి.

జయపా—(స్వగతము) ఆహా! ఈపలుకు లెంతసిగ్గు విడిపించుకు చున్నది. తమ్ముఁడును వీనిసంగతి నెఱుఁగడు గనుక యెట్టి కఠినకఠోరమగు పలుకులనుగ్గడించుచున్నాఁడు. అక్కటా! భగవంతుఁడీ మోహామునుదాని నేలసృష్టించెనో కదా!

వెంక—ఇంకనిన్నాళ్లయినా తనయింటికి పోవలెననిపోపునుగదా యిక నీకును నాకును దిక్కెవ్వరు?

పరి—నిన్ను విడనాడిపోవుదానను కానంటిని. అన్నిసంగతులకిని తలంపకుము.

వెం—నన్నుకడతేర్చెదవా?

పరి—మరణమౌపర్యంతము నిన్ను విడువను.

జయపా—(స్వగతము) ఈ యన్నదమ్ము లింతకాలంబును వీనితో సుఖంబుగ వర్తించుచున్నారు. కన్నతల్లి తనవలె పెద్ద కాలమును బాగుచేయని నాకింక దోఁచెనది. ఈవిధము సందరుని స్నేహమున గుర్తా? ఎక్కడికో పంపించి యిక్కడనుందును.

వెంక—ఎప్పటికైన నీతల్లి నాఁటికి కేగవలసినదానవేకదా ?

పరి—అట్లయినను నీవెన్నటికైనను నాచెలికాఁడగుదువు ? చిత్తంబున శ్రీతిలేక విడదెంచుచున్న నానాథునిఁ జంపివచ్చెదను. పిమ్మట మఱి నిన్నువిడువక వర్తించవచ్చును.

వెంక—అట్లు తప్పక చేసెదవా ! అట్లయినచో గానిమ్ము.

జయపా—(స్వగతము)

మ. సిరులొల్ల ప్రాణేశునిట్లు విడనాడి మగల్గొని • గోపాలకులతో గూడి చితే
శులువా! మేనెల్ల ఘోరబాధలయి యున్న నా • శోకంబాచినయుట్టి యీ
లలనల్ భరియించుచుండి కమ్మగును నా • స్నేహంబులన్ జెప్ప దే
యిల మిమ్మెన్న బంధువులెవ్వరు నన్ను • బిట్టేని యుమాధవుగా.

(7) సాంగు—జయపాలుఁడు కమాచి ఆటతాళము.

1॥ ఎంతకైనను తగినవాఁడవె । యింతిసిరిన్నావఁసి। కాంతుగొంతుక కోయనెంత । కార్యమునకుఁ దలపెట్టితే ॥ఎంత॥
2॥ మేకవన్నెల పులివైపతి । మిగుంగజూచితె ఘాతకే ! నీకతో మేదరిని గూడుచు । విభునిజంపగ నెంచితే।॥యెంత॥
3॥ అక్కటా స్త్రీజాతి ధారుణి । నెంతకైనను జాలదే । మక్కువలు చూపించినిషమయ మానసంబున జెలగగా ॥ఎంత॥

(ఇంచుకయాలోచించి) ఆహా! కలికాలంబున నెన్నిచిత్రంబులు గనుపించుచున్నవి. స్వమతస్వగౌరవాభిమానంబులకుఁగంటకవి. లజ్జ విడనాడబడినది. సజ్జనులకు హాని తేదలంచు దుర్మార్గులచేతలు ప్రబలిరి. కూటసాక్ష్యంబులకొనంగి ధనంబుఁగొనుచు మహానుభావులమని విర్రవీగు నవివేకులా పెక్కుమందికలరు. ప్రాణసమానులగురుని, తుదకుదానికిఁ బ్రత్యుత్తరంబైనను నిచ్చి నేని పరువుపోవునేమోయని తలంచుచు, మంత్రులహస్తంబున బొమ్మలులాగున నాదుభూనేతలు వెలసినారు. గురుసుశూశ్రూషజేసి సమస్తవిద్యల నభ్యసించి తుదను గురుపైఁ గాలుద్రిప్ప గోరుశిష్యులు ప్రబలుచుండిరి. పెద్దపెద్దయుద్యోగంబుల కాసించికొందరుకుమతులు తమభార్యలమొదలకేయు దుర్మార్గకృత్యంబులు దలంపరాదుకదా. పతిసేవవిడనాడి స్వైరిణీవృత్తిబూని చంచరించు సంసారతరుణులుసిగ్గులేక మందవమాసలుగ బయలుదేరుచుండిరి. నేఁడువిటకానిపై ప్రేమచేఁ దనభర్తను గూడ, జంపదలంచుగాంతను గన్నులారఁగంటిని. ఓహో! ప్రపంచంబున నింక నెన్నిమాయలు కలవో!

ప్రభా—మేకవనాయకా! ఆలోచింపకకత్తినొసంగి పంపుము.

వెంక—(కత్తినిచ్చుచు) ఇదిగోసఖీకాకిసేలచేసెదవో సుహాసిని నీకైన వెలిచినచో నీమాటకేమి నుండునఁ ఘట్టముగాగును ఎలాగైన నీమగని తుదముట్టించినచో మనము యిచ్చవచ్చినట్లు తక్కెరబిక్కెర

లాడుకొనుచు ప్రాణాలున్నంతవరకు హాయిగానుండవచ్చును.

ప్రభా—అతిరహస్యముగ జరిపినచ్చోద (నిద్రించుచున్నది)

వెంక—(నిష్క్రమించుచున్నాడు)

జయపా—(స్వగతము) ఈపాపాత్మురాలీతని జంపుటకై భర్తరాజపుత్రిక కేగినది. ఆహా! నాప్రాణమిత్రుండగు జయంతుండుదాని హస్తంబున మడియునా. అక్కటా! ఇప్పుడేమిచేయుదును! (ఆలోచించి) దీనికి నాలోచింపనేల?

తే॥ గీ॥ ప్రాణమిత్రునివేగ జం పఁ బూనినట్టి
యతివనిప్పుడు వారించి యనుపవలయు
ప్రాణములనావి కాపాడి భాగ్యమహిమ
మించు కీర్తంబుపొందుద మంచునాడ.

కావున నేమాత్రమును జాగుసేయక నీమెవెంటనేగి యెట్లయినను నాప్రాణమిత్రుని ప్రాణంబుల గాపాడెదను. (నిష్క్రమించుచున్నాడు)

రంగము—ప్రభావతీసౌధము.

ప్రభావతి—(ప్రవేశించి తలుపుదీసి) అందరును నిద్రావస్థనే యున్నారు. నాకార్యము నెరవేర్చుకొనవచ్చును. (అనిద్రించుచున్నజయంతుని సమీపించి) ఆహా! ఇప్పుడు నేనీతనిజంపనలవిగదేనా. ఇట్లాచరించితినేని యీతడు మడిసిన యనంతరము నా మొగంబుజూచువారెవ్వరు విలింతునై దెబ్బరులకంటె బరులా. భర్తనుజంపిన మహాపాతక మెన్నటికైన బోవునా. ఒకవేళ ప్రపంచమున కీసంగతిముందుముందు తెలిసెనేని నన్ను నిందింపరా? కావున నీకార్యముసేయకుండుట యేమేలనితలంచెద. [ఆలోచించి] ఇప్పుడీకృత్యంబుసేయుట మానితినేని మేదరిస్నేహమునకు భంగమువచ్చును. అతనిబాసి యొక్కత్రుటికాలంబయినను మనగలనా కావున నేననుకొన్నకార్యము చేసెదను. (కత్తినెత్తి) శరీరము కంపమెత్తుచున్నది. హృదయంబున ధైర్యమాగుట

లేము (ఇంచుకయూరకుండి) అక్కటా! ఎంతపాపకార్యము సేయదలంచితిని. భర్తనుచేతులార జంపదలంచుకొంటినే. (ఆలోచించి) ఇంకనాలోచించినచో బ్రయోజనములేదు. ఆలశ్యంబయినచో ముప్పువాటిల్లును. ఏమైననసరే వధించితీరెదను. (జయంతుని కంఠంబునఱకనేయును)

జయపా—(తొందరగాం బ్రవేశించి)

శా॥ ఘోరంబైన వధప్రయత్నమునకో ♦ గొంకేమియుంలేక యీ
నూరాకారు వధించి మేనఱుల ♦ బ్రాపిస్తువ్రుల్ సూతనా
నీరక్తంబు గాంచినట్టి నిను న ♦ ద్భుత్ నేను నాశింపగా
నీకెన్ వచ్చునునుంటి చంపెదను రా ♦ నీవాక్షిప్రాణేశ్వరున్.

(ప్రభావతికరము బట్టుకొనుచున్నాను)

ప్రభా—(జయపాలుంజూచి)

చ॥ ఎవండవున్నోడ నీవిటు లో ♦ కౌతభయంబును బూనకుండ, భూ
షనసుత సౌఖ్యరాజము ను ♦ పాలనవచ్చి కరంబుబట్టు చే

జయపా—

ఎవడంచునైననేమి రమ ♦ ణీ పతిజంపగనున్న నిన్నుభూ
షపురకుబట్టియీ నవగ ముం ♦ దుంబునవచ్చినిన్ బట్టిహాపురంతోన్॥

(8) పాంగు—జయపాలుడు జంగలావాని—రూపము

1॥ ఛీఛీ కులపాంసనీ । పతి । జెంపేనావొకో । నీ మనమేమరకై దుర్నీతి
బూనెదే ॥ఛీఛీ॥

2॥ గౌరవరాజకులాంబుధి । గరళముభంగి । మారణగారణవై జన్మం
బు గాంచితే ॥ఛీఛీకుల॥

3॥ సీకతనరాజవంశ సీతిమాసెనే । లోకము నీయపవశము నీలోల
మయ్యెనే ॥ఛీఛీకుల॥

(చచ్చిపడియున్న జయంతునిజూచి) హా! కులటా! నేనురాకమునుపేయంతంబునొందించితివా. ఛీ! పాంసురాలా! ఎంతకూరిరక్కసత్వంబు

గావించితివి! నీచకులుండగు మేకరింగూడి సౌఖ్యంబులందఁదలంచి యిట్టి క్రూరకార్యం బాచరించితివా. ఈపని నీవుసేయుచుండ నెవ్వరుజూడరని. తలంచితివి కాని యంతఃక్షుచరులగు సూర్యచంద్రాదుల కెరుకలేనిదీప్రపంచంబునందుండునా. ఓసీ! పాపాత్మురాలా! తుచ్ఛంబగు నిహలోక సౌఖ్యంబులకాసించి యెంతమహాకార్యంబొనరించితివి. ఈపాపమునీకెన్ని జన్మంబులకైననుబోవునా. నీవుపుట్టుటంజేసి వంశంబునకుఁగూడనపకీర్తిఁ వచ్చినదే. ఒక్కొక్కసమయంబునందుఁగటికవానికైనను గొఱ్ఱెఁగోయుటకుఁ జేయిరాకుండును అట్టియెడ దైవమానసుఁడగు ప్రాణనాథుని కంఠము తరుగుటకు నీచేతులెట్లాడెనోకదా. అవును మోహమే చేతులాడించును. కరకుతురకగర్భంబునఁ బుట్టుటకు మారుగా రాజవంశమున జన్మించితివిగాని, రాజపుత్రికాగుణంబులుమాత్రము కంచుకాగడఁబెట్టి వెదకినను గానరావు. జారిణివై ప్రాణేశ్వరునిఁ జంపిననిన్ను ముక్కముక్కలుగాఁజెక్కినను పాపంబుసంభవింపదు. (జయంతునిజూచి)

తే॥ గీ॥ అనుఁగుసఖుఁడ! కులట భార్యహస్తమందు
ప్రాణముంబాసిపోతివే ♦ పరమమిత్ర
నన్నువిడనాడి కృపలేక, ♦ యన్న! నిన్ను
గానఁజాలనైతిని కాల ♦ కర్మగతిని.

హా! మిత్రశేఖరా! !మనస్నేహాభంగ మెంతచేసినది. నీస్నేహమువీడినప్పుడే బ్రతుకుటదుర్లభంబనితోచిన నాకు, నీవుస్వర్గపురంబునకేగుటకనులారజూచి ప్రాణములతోనిల్వగలనా? అయ్యో? నన్నుమరచిపోతివా. నేనెంత బ్రతిమాలుకొన్నను నావాక్యంబుల నాలింపక నన్ను ద్రోసిపుచ్చితివి. అయ్యో! నాగతికేమనివగతు, నీవులేని యీ జన్మమునాకేల? అతిమృదువైన నీకంఠము కులటయగునీభార్య నఱుకుచుండ నీవెట్లోర్చితివోకదా,

ప్రభా—[తనలో] ఈతఁడెవ్వఁడో తెలియకుండెను. ఇప్పుడు నేనుమాటాడక యూరకుంటినేని ముప్పువాటిల్లును. కావున నొక్క చిత్రమును బన్ని యీతనిని రాజభటులకప్పగించెదను. (ప్రకాశముగా) ఓహో! రాజభటులారా! ఎవ్వఁడో యొక్క దుర్మార్గుండు భీతిలేక నాసౌధమును జొచ్చి నిదురించుచున్న నాభర్తను జంపుచున్నాఁడు. సత్వరంబుగవచ్చి రక్షింపుఁడు రక్షింపుఁడు.

[అనిబిగ్గరగాఁ గేకలిడుచున్నది.]

[అంత నిరువురురాజభటులు ప్రవేశించుచున్నారు]

రాజభటులు—(తొందరతో)

ప్రభా—ఆతఁడే. ఆతఁడే.

జయపా—(స్వగతము) ఆహా! కాంతలెంతకైనను జాలుదురు. ఈటక్కులాడి యెంతమాయపన్నినది. అక్కటా! ఇప్పుడు నేనేమిచేయుదు (ఆలోచించి) చేయుటకేమున్నది. ఎన్నియవస్థలుప్రాప్తించునో వానినన్నిటిని ననుభవించుటకు సంసిద్ధుఁడనై యుండుటయే కర్తవ్యము. (ప్రకాశముగా) రాజభటులారా! మీరాలోచింపననవసరములేదు. ఈరాజనందనునివధించిన దుర్మార్గుఁడను నేనె నన్నుమీయిచ్చవచ్చినట్లు చేయవచ్చును.

రాజభ—రమ్ము. నిన్నుమేమిప్పుడు కారాగృహంబునఁ బెట్టివైచి తెల్లవారినపిదప రాజుగారి సన్నిధింబెట్టెదము. (అనిజయపాలుని కారాగృహంబునకు దోడ్కొనిపోవుచున్నారు)

ప్రభా—ఇప్పటికి నాహృదయము చల్లబడినది.

[నిష్క్రమించుచున్నది]

ఇది ద్వితీయాంకము.



# సంగీత జయంత జయపాలము

## తృతీయాంకము.

[కారాగృహము]

జయపా—(ప్రవేశించి) కష్టా! యెదకు రాయక్కయిల్లుగాఁ బరిణమించినది.

(౧) సాంగు—జయపాలుడు సింధుకమాచి, అట—పామగయే.

1॥ హావిధి వైదములు । ఆశ్చర్యములు॥హావిధి వై
పున్నైవమునకునే । బోవ పాపమెమరయ్యో । యెన్నరాని । బన్న
మందిచె॥ హావిధి॥

3॥ సతులమాటలనే । సత్యమందురుధాత్రి । అనృతము కాపురుషు
లాడిన మాటలు॥హావిధి॥

దీనికంతకును వగవనుగాని మిగులిని మరణంబునకు మాత్రము వగచుచుంటి. (ప్రభావతినుద్దేశించి) హా! చపలచిత్తా! జారిణీ! గోముఖవ్యాఘ్రమా! ఎంతటిదానవే రాజభోగములకై నిట్టిమాయబన్నినన్ను కారాగృహనివాసునిగాఁ జేసితివి. ఈసమయంబునఁ దప్పించుకొనుటయే ప్రధానంబని తలంచితివి గాని నమ్మదిమీఁద సత్యముబయలుపడునని యెఱుఁగలేకపోతివి. నిరతంబును జయునితోఁగలిసి చరించుచు నేనుకూడ కొంటిగ నాతనిని స్వర్గంబునకంపు నుడువుమాటినిగదా నందనోద్యానంబులందు విహరించు నేనిప్పుడీ కారాగృహంబునందు విహరించుచుంటిని. అక్కట! పూర్వకృతకర్మఫలం బనుభవింపకతీరునా.

విదిసేనుఁడు—(ప్రవేశించి) కారాగృహంబునందున్న సన్యాసి జయుఁడు ఖైదారాత్రియందు తప్పించుకొని పోయినవారని వినిపించె?)

గారు విచారణసేయబోఁగా నేను వారి వారించి యందలి నిజంబు నా రసెదను గావున మూఁడుదినంబు లందుండ గడుపీయుఁడని కోరఁగా నా రందులకు సమ్మతించిరికదా. (ఆలోచించి) ఆసన్యాసియేమి? అర్ధరాత్రి యందు నిశ్చితితో రాజపుత్రికాసౌధంబున కొచ్చి జయంతుని వధియించుటేమి, ఇదినాకమిక్కిలి యనుమానముగనున్నది. కావున నందలి నిజమైనయుదంతం బీసన్యాసివే కనుఁగొనవలెను. [సన్యాసిసమీపించి[

తే॥ గీ॥ నీదురూపంబుజూడ ము ♦ నీంద్రుమ భాతి
గానుపించుచునుండెను ♦ కరుణలేక
చెలను బడనైచె నెవ్వఁడు ♦ చెప్పుమయ్య
సతసంబునుగూర్తు నీ ♦ స్వాంతమునకు

జయపా—

తే॥ గీ॥ నీవువచియించునట్టుల ♦ నేను మునినె
కాని నాదుపురాకృత ♦ కర్మవశము
చేతఁ బొందఁగాగలిగితి ♦ జెరను నేమి
పల్కుటకు నోరురాదయ్యె ♦ భవ్యచరిత.

అయ్యా! నాయందుఁ గృపాంతరంగులైయి నా క్లేశమూలింపఁ నెంచిన భవదీయనామంబెద్దియో తెలిపి సన్నానందపరచెదవా?

వీర—ఓయీ! నేనెవ్వరినో కనుఁగొనలేకుంటివా. ఈపట్టణం బేలు మహీపతికి నాత్మజుండనగు వీరసేనుఁడ.

జయపా—రాజకుమారా! అట్లయినచో నంతయుఁదెలిసియుం డియు నడిగెదవేల? నీసోదరి నా నిన్న (అర్ధరాత్రి)యందుఁజొచ్చి యామె భర్తను జంపెనని నన్ను చెరసాలయందుంచు దైవసంగతి నీ కెరింగినది కాదా.

వీర—జయంతునిచంపినది నిజమేనా?

జయపా—నిజముగనుకనే నాకీశిక్ష విధింపఁబడినది.

వీర—అపలుకుల కేమిలెమ్ము. నీవు సన్యాసివేషధరుండవగు నొకక్షత్రియకుమారునివలెఁ గాన్పించుచుంటివి. నీవేషము నేటికి ధరించితివో చెప్పుము. నీస్వాంతంబున భీతిజెంద నవసరములేదు.

జయపా—అయ్యా! నానిజవర్తమానముతో నీకేమిపనియున్నది

వీర—జయంతుని వధనుగూర్చి నాకనుమానము బుట్టుచున్నది? ఆకారణంబున నిన్నడుగుచుంటి సందియుంబుడక వచింపుము.

జయపా—సందియ మేమున్నది? ఆతనిని వధించిన పాపాత్ము డను నేనే.

వీర—నీవు వచించిన వాక్యంబు నేనునమ్మజాలను. ఈసంగతి నిగూర్చి మాతండ్రిగారు విచారింపఁ దలంచియుండగా, నిందలి నిజంబు నేను గనుంగొనెదను గాన మూడుదినంబులు గడుపీయుడని కోరితి. అందులకు వారు సమ్మతించిరి. ఆకారణంబున నేనిప్పు డిచ్చటకువచ్చితి కావున నిందలి సత్యంబంతయు నీవలనఁ దెలిసికొనవలెను.

జయపా—జరిగిపోయినదానిని నీవు మరల బయలుసకుఁ దే దలంచుచుంటివే. అనవసరముగ లేనిపోని శ్రమయేలపడెదవు?

వీర—ఏమియు నెరుంగని నిన్నన్యాయముగఁ జెరబడవైచి నందు కెంతయు విచారించుచున్నాడ.

జయపా—జయంతుని నేనువధింపలేదని నీకుఁదోచుచున్నదా?

వీర—నిస్సందేహముగ.

జయపా—ఎవరువధించిరని నీకుఁ దోచుచున్నది?

వీర—స్త్రీలు కడుసాహసులుకదా. ఎప్పటికెట్టిమాయ బన్నఁగలరో యెవ్వరెరుంగుదురు?

జయపా—రాజకుమారా! నీబుద్ధికి సంతసించితిని. ఇందలినిజంబునకు రేపురాత్రి నాకడ కరుదెంచిన యాకేయునంతయు నాకోనుంటి వే తెలియజేసెదను పొమ్ము. (నిష్క్రమించుచున్నారు.)

రంగము—ప్రభావతిసౌధము.

[వీరసేనుడు, జయపాలుడు ప్రవేశించుచున్నారు]

వీర—నన్నిక్కడకుఁ గొనితెచ్చితివేల? ఇది మాప్రభావతిసౌధమే.

జయపా—చిత్రమగు నాటకబంతయు నీస్థలంబునుండినే నీవు వీక్షించెదవుగాక. నేఁ జెప్పినట్టుమాత్రము చేయుచుండుము. సమస్తమును నీకు విశదము కాఁగలదు. మనమీ యరుగుమూలను పరుండియుందము. పిమ్మట నేమగునో చూచుచుండుము.

వీర—నీవు చెప్పినయట్లే చేయుదము

(అంత నిరువురు అరుగుపైఁ బండుకొనుచున్నారు)

(అంత తలుపు చప్పుడు వినవచ్చుచున్నది.)

వీర—ఓయీ! తలుపుచప్పుడు వినవచ్చుచున్నది. ఎవరైనను మనలజూచి యేానవాలు పట్టరుకదా.

జయపా—మనల నెవ్వరును నేమియుననరు. నీవు చూచుచు మాటలాడక యూరకుండుము.

ప్రభావతి—(తలుపుదీసికొని రాజవీధిలోనికివచ్చి) ఇంక నేను మేదరికృహంబున కేఁగి సత్వరంబుగ రావలెను. (నడచుచున్నది.)

వీర—(జయపాలునితో) ఏమీ? ఆశ్చర్యముగనున్నది. ఈమె నాసోదరియే ఈయర్ధరాత్రింబున నెక్కడికి కేగుచుండెనోకదా! కనుగొందునా!

జయపా—నీవేమియుఁ జేయఁగూడదని చెప్పియుంటిని కదా. అట్లేమైనఁ జేసితివేని నే కారాగృహంబులోనికిఁ బోయెదను.

వీర—ఏమియుఁ చేయను. నీయానతి ప్రకారమువర్తించెదను. ఇంక నిప్పుడేమి చేయుదము?

జయ—ఇప్పుడు మనమీమెవెంట నీమెకుఁ గనబడకుండ నేఁగవలెను. తరువాత నీవే చూచెదవు.

(ఇద్దరును ప్రభావతికి గనబడకుండ నడచుచున్నారు)

వీర—మిత్రమా! నామనంబంతయు డోలాయమాన మగుచున్నది. నాసోదరి నిక్కముగ నక్షత్రంబున నొంటరిగ నింతదూరం బరుదెంచినది. ఇప్పుడు మేనరికమును బరీక్షించుచున్నాము. ఛీ! ఇక్కాంత యెక్కడికేల వచ్చుచున్నదో కదా! స్నేహితుడా! ఇంక సంశయమునకు నవకాశంబుదే నేమాటకు నైనను గదా.

జయపా—అదియేకద నిజమని నమ్ముటకు యుక్తమో నాథా! నేఁబోయెద. నిజమువచ్చినట్లు నేటికో నను.

వీర—మంచిది. వేగ రమ్ము.

[ తెర లేచును ]

మేనరి గృహము.

వీర—ఆహా! ఏమిది! సిగ్గులేక నాసోదరి యీతనితో గృహంబు బ్రవేశించుచున్నదే. మిత్రమా! నా కోపం బాగకున్నది. ఈకరవాలంబుతో నాసోదరి శిరంబును ఖండించెదనా!

జయపా—మాటిమాటికి నిట్లు పలుకకుము. శాంతింపుము. నేని నేను నీతో రాకనే యుందును.

వీర—ఓయీ! స్నేహితుడా!

తే॥ గీ॥ క్షత్రియాన్వయమునందున ♦ జన్మమొంది
విమల కీర్తిఁ గడించిన ♦ వృద్ధునకుఁ
బుత్రికైయు; నీచమౌ ♦ పనిఁ జేసె
నక్కటా చూచి సహింప ♦ నగునె నాకు

ఉ॥ స్త్రీవధ పాపమెంతయును ♦ చెందిన చెందగనిమ్ము నన్ను ధా
త్రీవిభుఁ డుగ్రమూర్తి యయి ♦ నిప్పుడె చంపగనిమ్ము నల్వురున్
ఛ, వెలదిన్ వధించెనని ♦ చెప్పిన చెప్పుకొనంగనిమ్ము; నే
నీవనితన్ వధింపకను ♦ నెంతయు సైపఁగజాల మిత్రమా!

ఆహా! స్త్రీలమాయ! "చేసెడివి మాఘస్నానములు. దూరెడివి దొమ్మరిగుడిసెలు." అను నార్యోక్తి యీఖండాలియందుఁ గన్పట్టుచున్నది.

జయపా—నాయిచ్చవచ్చినట్లు నీవు నటించెదవా! లేక నన్నుఁ గారాగృహంబునకుఁ బొమ్మని యాజ్ఞ నిత్తువా?

వీర—సఖుడా! నాసోదరి నాకనులయెదుట నిట్టి సుమా! స్త్రీ బౌనర్భుచుండగా నెట్లూరకొనుమని చెప్పగలిగితివి? ఇట్టి దుశ్చారిత్రంబు నుబ్రపంచకంబున బ్రతుకనిచ్చినచో వంశంబునకెల్ల దుర్యశంబు సంభవింపదా.

(10) పాట—పీరసేనుని శుద్ధబంగాళా—త్రిశ్రజాతి.

1। కటకటకన్నెక । శోరపువాక్యము । లెటువినిసహింతుణా॥

అసులతో॥

సోదరినీచునిమేదరిగూడుట। చూడగలిగెఘనశోకము హెచ్చెను॥ కట

2॥ తలవంపులునాకు । గలిగెనేమిసేతు । నిలవరియింపగ । నింతయు సైపను॥

3। యీగతినామది । యెట్టికార్యమైన । సేయగనోపను । చింతలనమ్రెను॥కటకట॥

జయపా—యిప్పుడు నీవింత తొందరపడినగాని నాటకాంతమువఱకును గూర్చినీకు నిజంబెల్లు తెలియును కావున నేమియు మాటలాడక నీవాగ్నివాగి నీసోదరియు మేదరియుఁ జెప్పుకొనుపలుకుల నాలింపుము.

వీర—నీవు చెప్పినట్లే కావించెదను.

[వెంకడు—ప్రభావతి ప్రవేశించుచున్నారు]

వెంక—ఆ ఏంటే! ఆపనికాజేసివచ్చేసినావా. అమ్మయ్యో సంఫేమేశావా!

ప్రభా—అందుకు సందియమేమి?

వెంక—ఏలాసేశావో నాకుజెప్పవమ్మా; యీమాటయింటేనా గుండెకాయలు మెడనులిమిన కోడిపిల్లలాగ కొట్టుకుంటున్నాది.

ప్రభా—మొన్న రేయి నీయొద్దనుండి ఖడ్గములీసుకొనిపోయి, నిదురించుచున్న నాభర్తకంఠంబు నరికితిని. ఇంతలో నెక్కడనుండియో యొకసన్యాసివేషధరుండు వచ్చి భర్తను కను జాపలేదనికలంచి వలదు వలదని పలికెను. పదపడి కొంతసేపటికి నానాథుండు చచ్చిపడియుండుటవీక్షించి నన్ను నేకమూర్ఛాపలజలికెను.

వెంక—ఓరిబాబో! కొంపమునిచావాసే టీ! యీయేకాంతం బయలుబడలేదుగంద; నాపాణాలెగిరిపోతు టూన్నాయి.

ప్రభా—నేనంతపిచ్చిదాననుకొంటివా యేమి? ఆసన్యాసి నన్నుకన్ను దూషించునప్పుడు నా కేమియుందోచక నామనంబు డోలాయమానమై నారహస్యము బయలుపడునేమోయని భీతిజెంది యొకపత్రి మందుమాయబన్నితిని.

వెంక—ఆ! మాయేపన్నేశావు? ఏంసేశావు? ఆలాంటిపాంత కాదివి కనుకనే యిందుకుసిద్ధపడ్డావు. అజాయినేంజరిగింది సెప్పవమ్మా

జయపా—(వీరసేనుని నవలోకించి) రాజకుమారా! సావధానచిత్తుండవై వారిసంభాషణ నాలకింపుచుందుము.

ప్రభా—అప్పుడు నేను ధైర్యముబూని "ఓరాజభటులారా నాభర్తనిదురించుచుండగా నెవడో యొకదుర్మార్గుడు నాయంతఃపురంబుజొచ్చి యతన్నిని వధించుచున్నాడు. తక్షణం చనుదెంచి యతనినిశిక్షింపుడు" అని బిగ్గరగా గేకలు వెట్టితి.

వీరసే—ఆహా! ఎంతిదారుణ మొంతదారుణము.

తే॥ గీ॥ జారునింగూడ భర్తను ♦ జంపి; భీతి
భేర ధ్యానేర మక్కటా ♦ లేమమోహ

మరియొకరిపైన; మాయూప్ర ♦ పంచమందు
నింక నెట్టివారుండిరో ♦ యోచిచూడ.

ఓసీ! మాయలాడి ! ప్రభావతీ !

సీ॥ చిన్నారి పొన్నారి ♦ చిరుతపాపనటంచు
దలపోసె; నీకీతిం ♦ దలపలేదు
సుగుణపుం బేరిమై ♦ శోభిల్లుదువటంచు
దలపోసె; నీకీర్తిం ♦ దలపలేదు
పతిసేయ జేయుచుం ♦ బతివ్రతవిల్లుదువంచు
దలపోసె; నీకీత్రిం ♦ దలపలేదు
దివ్యమూర్తివని ♦ దేవ్రతపటంచును
దలపోసె; నీకీర్తిం ♦ దలపలేదు.

తే॥ గీ॥ కులటవై యుల్లపనితోం ♦ గుతలమందు
సంచరించెదవంచును ♦ నంచితముగ
దలంపగాలేను నిరతంబు ♦ తండ్రి; దుర్గు
ణంపు చేటివౌదంచు ♦ నాతిమిన్న.

(ఇంచుక యూరకుండి) ఆహా! స్త్రీలెంతమాయలాండ్రు.

తే॥ గీ॥ లజ్జవిడనాడి విటకాండ్ర ♦ పజ్జచేరి
పైకి శ్రీరంగనీతులం ♦ బల్కుచుండు
తరుణులం బతివ్రతలటంచు ♦ దలచుకంటె
మోసమొండుకానంబడదు ♦ భూమియందు.

జయపా—రాజనందనా? వింటివా! జయంత వధయందలి సత్యము-

వీర—ఏమియుం బల్కుటకు నోరాడకున్నది. ఈమహాచ్ఛరిత్రి [illegible] భగవంతుడు నాకు స్వయముగా నెఱింగించి, నాకిందు టకు నేసిన [illegible] జేసెనుగదా. అక్కటా!

ఎంతఘోరమగుమాయ బన్నినది. మిత్రిమా! ఇంకనీవు నన్ను వారిం పకుము. ఇట్టిమహాకార్యం బాచరించుచు, వంశమున కపకీర్తి దెచ్చుచు న్న యీపలుగు దౌర్భాగ్యురాలిని నాకరవాలంబున ఖండించి కృతా ర్థుండనయ్యెద. (ప్రిభావతిపై కేఁగనెంచుచున్నాఁడు)

జయపా—నీవట్టికార్యమును జేయుట మంచిదికాదుసుమీ

వీర—అట్లయినచో నీప్రకార మూచరించెద. అని రాజభ టులను గట్టిగాఁ బిలుచుచున్నాడు.)

వెంక—(ప్రిభావతినిజూచి) అదిగో ఏదో కొంపముంచావు అ ల్లరేమేదోవినఁబడుచున్నాది- నాకాళ్ళువడకుచున్నాయి నాపాణాలిమీ దికొచ్చేసిందికాబోలురా బాబు. ఎప్పుడీలాటి సంసారిఘాతలకి పోరా దురా బాబు-

ప్రిభా—నాశరీరంబతయుఁ గంపమెత్తుచున్నది- అరుగో! యె వ్వరో యిరువురుపురుషు లాచాయ నిలబడియున్నారు- (పరికించి) అ మ్మయో ఇంకనేమున్నది. ఎవ్వరోయనికొంటిని- నాసోదరుండగు వీరసేనుఁడు మున్నరేయి నాభర్తను వధించునప్పుడు వారింపవచ్చి న సన్యాసియు అయ్యో! మనగుట్టు బయలుపడినది- ఇంకమనకేమి దిక్కు- ఇప్పుడెందుబోగలము- అక్కటా! ముప్పువచ్చినది-

[రాజభటులు ప్రవేశించుచున్నారు)

రాజభ—ఎవరు మనలబిల్చునది- (అని ముందున్న వీరసేనునిం జూచి సమీపించి) మహారాజకుమారా! ఏమిసెలవు?

వీరసే—రాజభటులారా! ఆమేడరిగృహంబుననున్న కాంతా మణిని, నామేదరిని దక్షణంబ కారాగృహవాసులుగాఁ జేయుడు- ఇది యే యాజ్ఞ.

రాజభటులు, (ప్రభావతిని మేదరిని గారాగృహంబునకుఁ దీసు కొనిపోవుచున్నారు)

రంగము—రాజసభ.

[చిత్రకేతుడు, వీరసేనుడు, జయవర్మ, ప్రవేశించుచున్నారు]

చిత్ర—కుమారా! వీరసేనా! అశ్వశాలాంబునందుఁ గుమారి శౌర్యంబుఁ జూచ్చి జయంతునిజంపిన యాసన్యాసింగూర్చి నివారింపనెంచిన దినంబు నేడేకదా. ఆనేరంబునందలి సత్యాసత్యంబు లరయుటకు మూడుదినంబులు నీవు గడువడిగితివి? నీవేమియాలోచించితివి.

వీ—ఆలోచించుటకేమున్నది. అంతయుసిద్ధమయ్యే యున్నది. (పరిక్కకుదిరిగి) సేవకా?

సేవ—(ప్రవేశించి) ఏమిసెలవు?

వీర—నీవు కారాగృహమునకేగి యక్కడ రక్షకభటులతో నిన్న రేయి కారాగార నివాసులుగాఁ జేయబడిన కాంతను పురుషుని నదివరకున్న సన్యాసిని దోడ్కొనిరమ్మని రాజుగారియాజ్ఞగాఁ దెలిపి రమ్ము.

సేవ—చిత్తము. [నిష్క్రమించుచున్నాడు]

చిత్ర—వీరసేనా! నిన్న రేయి, కారాగారనివాసులుగా జేయబడిన పురుషుడును గాంతయు నెవ్వరు?

వీర—శత్రుడి! అదియంతయుఁ దమకింకొక ల్పకాలంబులో విశదముకాగలదు. ఇంతలో నేనుచెప్పి తమచిత్తంబునకు సంతాపంబుజేర్పనేల?

చిత్ర—ఇదివరకే వ్యాకులపడుచున్న నాకు మరింత సంతాపంబు కలుగునా?

వీర—తమకేకాదు. ఈజయంతునివధమనకుటుంబమున కంతకు సంతోషము గలుగ జేయుచున్నది. సంతాపమేగాక మన రాజవంశంబున కెల్ల మర్యాదంబు దెచ్చినది

చిత్ర—నందనా! అదియెంతయొ నాకుఁ దెలుపరాదా?

వీర—అదిగో నేరస్థులను భటులు తోడితెచ్చుచున్నారు-న
మస్తమును మనకిప్పుడే తెలియఁగలదు-

[సన్యాసివేషధరుఁడగు జయపాలుఁడు ప్రభావతి, మేనకలను
కొని వెంటరా రాజభటులు ప్రవేశించుచున్నారు]

చిత్ర—పుత్రికా! ఆమె మనప్రభావతియే కదా- లేక నాకన్ను
లే మోసపుచ్చుచున్నవా- కాకున్నచో స్వప్నావస్థనుంటినా, కలగాంచుచుంటినా

వీర—రాజేంద్ర! నీవు జాగ్రదవస్థయందే యుంటివి- ఆమె నా
సోదరియు, నీపుత్రికయు నగు ప్రభావతియే- అందుకు సందియంబేమి
యులేదు-

చిత్ర—కుమారా! నామనంబంతయుఁ గలతజెందుచున్నది-
నా హృదయంబు వింతగాఁ గొట్టుకొనుచున్నది-

వీర—జనకా! ఈకలికాలంబున వింతలకేమికొదువ- ఇంకను
మనము ప్రస్తుతాంశమునుగూర్చి విచారింతము- దేవరవారు నాసోదరిని,
నీకుమారిని గారాగృహవాసులగుటకుఁ గారణంబడిగి తెలిసికొనుఁడు-

ప్రభా—(తలవంచి కన్నీరు నించుచున్నది-)

చిత్ర—(ప్రభావతి నవలోకించి) కుమారీ! ప్రభావతీ! ఏమిది-
ఆశ్చర్యకరముగా నున్నది- నీవిక్కడుంటకు కారణము?

వీర—అమ్మాయీ! కన్నీరునిండెదవేల? పూర్వకృతప్రారబ్ధ
కారణంబున నీకిట్టి సంప్రాప్తించినదియందురు- గుట్టుబయలెక్కినది- ఈ
రాజసభయందు నీవు చెప్పకపోయినను సత్యాసత్యములు విచారణ
మీఁదఁ దెలియకమానవు- కావున చింతింపక నిజము దెల్పుము-

చిత్ర—(స్వగతము) నిండుసభయం దిట్లు ప్రవేశించునప్పుడో ఏమి
సంగతోగాని యామెను ఇదియంతయు వీక్షింపగా నాకుఁ జిత్రముగ
గన్పట్టుచున్నది- (ప్రకాశముగా) ప్రభావతీ! నిజమునకు పలుకులకుఁ
బ్రత్యుత్తరంబిమ్ము-

ప్రభా—తండ్రీ! చెప్పుటకేమున్నది. ఇదినాకర్మవ్రాఁత ఇట్లి చ్చట కీడ్చుకొనివచ్చినది. ఇంతకంటె నేనేమియుజెప్పలేను. (తనలో) అయ్యో! నాకింక నేమితెరవు. ఇప్పుడెవ్వరిం జేరుదు. అక్కటా! ఈరహ స్యము నాసోదరునికే తెలియవలెనా; తెలిసెబో యతఁ డూరకుండక మమ్ముగారాగృహంబున బడవేయనేల? ఇప్పుడీరహస్యమునిండుకొలు వున బయలుపడక మానదుకదా. చేతులారా దెచ్చిపెట్టుకొంటిని.

వీర—ఓరీ! మేదరీ! రాజభటులు నిన్ను జెరసాలయం దేల త్రోసిరి?

వెంక—మా రాజా నాకత్తితోడు. నాసపాపమెరుగను ఒట్టి పున్నాన్ని నన్నురాతిరి కలుకట్టుకొనిపోయి బందెకాలోయేసినారుబాబు.

వీర—పాపము! ఏమియు నెరుంగని నిన్నన్యాయముగాఁ బడ వేసిరిగా! (జయపాలుని దిలకించి) తపోధనునిబోలియున్న నీకుఁ గూడఁ గారాగృహవాసతయే పట్టెనదా.

జయపా—రాజనందనా! దేవరవారి సోదరియగు నీప్రభావతి సౌధం బర్ధరాత్రింబునజొచ్చి యీమెభర్తను వధించినందులకు నన్నుఁ గారాగృహబద్ధుని గావించిరి.

వీర—నీవు నిజముగా జయంతుని వధించితివా లేదా?

జయపా—ఆసంగతి నాకును భగవంతునకుఁ దెలియును. అత ని వధించితినను నేరము మాత్రము నాపై మోపబడెను.

వీర—ఆవధయందలి సత్యమును నీవువెల్లడిపరచెదవా?

జయపా—దేవా! మీరెట్టిదండన విధించినను సందులకు సమ్మ తించి యనుభవించెదనుగాని యీనీచమగునోటితో నందలి సత్యము మాత్రము నాయంతట నేను వెల్లడింపజాల. మహారాజకుమారా నన్ను మన్నింపుము.

వీర—(మేదరిని విలోకించి) ఓరీ! నీవింక నసత్యము పలుకక

యథార్థమంతయు నెఱింగింపుము. అట్లెఱింగింపవేని నీవు మరణదండన
కుఁ బాలుగావలసి యుందువు.

వెంక—(తనలో) అయ్యోరాబ్బో! ఇప్పుడు నిజంచెప్పకపోతేయిప్పుడు నాప్రాణంమీదికొచ్చేసింది. సలరా కిపోతుంది. ఎక్కడోకంటోప్పురాణ్ణో విరావోరి శిల్లా ఎదుర్చుకొని మూటకాయిలుకు వెల్లూల్లారి గాధుల్లు కోను యగుబోతు చేదరిముండాకొడుకును నేనేపడరదా లేక! హాయెంత్యో ఆపాయకొరికి నాకేలప్పుట్టాల అన్నా నాబుద్ధియెంతగడ్డితిందో! అప్పుం గాపాలవంటి రాచకులానికి పందిపాలుకులిపెసానుగందా! యీలాంటిబుద్ధిలేనిపని చేసినాప్రాణంమీదికి కేలరాదు యేంచేయను సరే యేంచేయను యీపిరసేరాచాయకు లంతానిజ. ఇలిసిందనేనావే. దాగదుయికేంప్రయోజనంలేదు నామూలాన యీరాజోరిపిల్ల పాశాలుకూడా పోతాయిరాబాబు ఏంచేయను (ప్రకాశము) మహారాజాకరుణించండి బాబూరక్షించండి యింకమీకాడ అబద్ధంచెప్పను అవిగ్రాన్ని దేవకోరి కటాచ్ఛం నాపున్నెం నన్ను మీరేరాక్షించినాసరే నేసిద్ధంగావున్నాను యీపెబానతిగారికి నాకును రెండేళ్ళనుండి నేస్తాలున్నాయిబాబు.

చిత్ర—(స్వగతము) ఇట్టికఠినకఠోరముగువార్త విని యీనా హృదయంబు బగులకున్నదికదా. ఆ విధాత నాహృదయంబుపాషాణంబుతో నిర్మించియుండనోపు. ఉత్తమకన్యయనంత సజాతయగునాపుత్రికను, నీచకులుండగు నీమేదరికిని రెండుసంవత్సరముల నుండి మైత్రి కలదట ఛీ! ఎంతమాటవింటిని. "యాదవకులంబున ముసలముఁబుట్టిన" దన్నట్లు మారాచవంశమున కులటయగు నాకుమారి జన్మించెను. ఇప్పుడు నేనేమని విచారింతు.

తే॥ గీ॥ పండువంటి కులంబెల్ల ♦ భస్మమయ్యె
సంభవంబయ్యె గడుదుర్య ♦ శంబు; నన్నె

నయ్యో భూనాథులెల్లరు ♦ నకట; కులట
యౌ కుమారిక జన్మంబు ♦ సందుకతన.

[11] సాంగు—చిత్రసేనుడు అఠాణా రూపకము.

1॥ ఎంతఘోరకార్యము । హా!ంతకాంతపుత్రిజేసె। ఎంత॥ నీచుని
మే దిసిగలయుము । కాంతుని గొంతుకోసె పుత్రి। ఎంత॥

2॥ పాలబోలు రాచకులము । పాడుచేసె దుష్టనేస్తి । ఏలిలను సహి
యించెద । ఇట్టిపాపకార్యము విని॥ఎంత॥

3॥ ఏను సుతునానుజాత్తు । నిట్టి దుశ్చరిత్ర గాంచి । యింక హీతలము
ెత్తి బ్రతుక । నెంతయు సహింపగలనె॥ఎంత॥

అక్కటా ఇంక నలుగురిలో దలయెత్తి మెలగనేర్తునా?

వీర—(రాజును విలోకించి తండ్రీ! విచారించుచుంటిరేలా?

చిత్ర—కుమారాపమున్నది. ఎన్నడును దలంచియుండని యపకీర్తి వచ్చినందులకు జింతిల్లుచున్నాడ.

వీర—రాజేంద్రా! చింతింపనందులకు కారణంబు లేదు. ఇది మానము ముందు వినఁబోవు నాగరికులు వ్యాపింపఁజేసెదరంబులై తామెప్పుడు చెప్పుదురు. కావున ధైర్యము వహింపుడని చిత్తగింపుడు. (మేదరిం జూచి) ఓసీ! నీవు చూచినయట్లు చెప్పుము.

సీత—బాబూ, యీమె నాగువెపిస్కాడికి పోయిరాగానా నడిరేయి నచ్చేటి నాటుండేది మారాజా అనిడయుగడొచ్చిన దినాన రేత్రికూడ నాయుకాలంకాడకొచ్చేసింది. యేమియిందుకూ ఇలా సేసావని అడిగాను సామి నేను నాభర్తవచ్చేసాడు అతడున్న మసకూటాలను బంగారుస్తుంది నీక త్తినాచేతికిస్తే నామొగడు నిద్దరపోతుండగా సంపేసినత్తాను. అనిసెప్పి యీయమెమ్మోరు నాసేతికత్తిపుచ్చుకొనిపోయింగి. మారాజా అప్పుడు నేనొద్దనేసెప్పినాను. కానినామాట యినక ఆలాసేసింది యేలికా.

చిత్ర—(స్వగతము) ఆహా! స్త్రీలెంతకైనను జాలుదురు.

తే॥ గీ॥ మంచివాకిరగాను ♦ పించుచుందు
రెన్నిమాయలో వన్నగా ♦ నెంచుచుందు
రమణులను గూడుచుండి ♦ రంగనీతు
లెన్నియో పల్కుచుందురి మ ♦ హినియందు

స్త్రీచిత్తవృత్తిం దెలియనెవ్వరికిని సులభంబుకాదుకదా. ఈదారిణి విటకాని స్నేహము శాశ్వతంబని తలంచి భర్తనుజంపదలచెనండట. కటకటా! ఎంతదారుణము. (పుత్రికనుద్దేశించి) హా! పుత్రీ, పరిభావతి! ఉభయకులంబులకును కీర్తిదెచ్చి చంద్రమతీ ద్రౌపదీత్యాది కాంతారశిరోమణులు పోయిన తెరువున బోయి కీర్తిగాంచెదవని తలంచితినిగాని యీరీతి దుశ్చారిత్రవై నావంశంబునకెల్ల నపకీర్తిదెత్తువని దలంపలేను. సద్గుణంబులులేని పుత్రికలు పుట్టుట కడుపుచేటు గదా. ఇటువంటి పాపాత్ములు పుట్టిననేమి గిట్టిననేమి?

వీర—(మేదినిని విలోకించి) తరువాత.

మెంక—ఆజాయినీయమ్మ నాచేతికత్తెట్టికెళ్ళి మంచినిద్దర పోతుండగా మగని మెడనరుకుచుండగా అ,అ,ఆగు ఆగు నరకొద్దని కేకవేస్తూ ఒకజోగివాడు అడ్డంకి పెట్టినాడంట అంతలోకే యీబిడనరికేసిందంట. ఆజాయినడ్డుకొన్న సన్యాసిగాడినిచూపి యీయమ్మభయపడి ఆచేటుపని ఆజోగాడిమీదికి తోసేయాలని రాజభటులార నామగని నెవ్వడో చంపుచుండాడు బేగేవచ్చిరచ్చించాల అని కేకలేసిందంట భటులాకేకలిని ఆజోగియాతని కట్టుకుపోయినారని నిన్నరేయి యీబిడనాతో సెప్పింది అంతేకాని నానోసంగతి యెరుగను బాబు యీపాపానికి నాకత్తికూడా సాయపడ్డదిమాట సత్తెం ఆమీద పబువులసిత్తం యీమరుమారుగని యీతాగుబోతుమెదనరు మీరేమిచేసినను నే మెచ్చు నాపాణాలు మీకిచ్చేసాను మీచిత్తం బాబు

పరిభా—(తనలో) ఈమేరకి రహస్యంబంతయుఁ బూసగుచ్చి

నట్లువచించినాఁడు. ఇంక నేనెంతమాత్రమును మఱియొక తీరునఁజెప్పి తప్పించుకొనుటకు మార్గములేదు. ఇందుకునేనోడంబడియే తీరవలయును. అక్కటా! పతులనువంచించి యుపపతులను జేరుటవలనఁ గలిగెడు నష్టము నాకిప్పుడు కదా బోధపడినది.

వీర—(ప్రభావతినిజూచి) ప్రభావతీ! ఇందులనుగురించి నీవేమి వచించెదవు. ఈఈతుచ్ఛుఁడు పలికినపలుకులకు లన్నియు నిజమేనా!

ప్రభా—(తనలో) ఈతనిపల్కులకిఁక నేమిప్రత్యుత్తరంబిత్తు? తలయెత్తి మాటాఁడగలనా! జీవనంబులుదాల్చి భూమిపైబ్రతుకగలనా! (ఏమియు మాటలాడక యూరకొని యుండెను.

సోదరీ! నిరుత్తరంబంగీకార సూచకంబేకదా.

చిత్ర—(తనయునిజూచి) కుమారా! నేనింక సభాస్థానంబున నుండఁజాల. ఇందునీయిచ్చవచ్చినట్లు విచారించి నేరస్థులను శిక్షింపుము. ఈయధికారము నీకొసంగితి. (నిష్క్రమించుచున్నాఁడు)

ప్రభా—సోదరా! నీవింకనన్ను గ్రుచ్చిగ్రుచ్చి యడుగనేల. సమస్తంబునునీకుఁ దెలిసియేయున్నది. పూర్వజన్మ పాపంబునం జేసి నేనిట్టి కార్యంబునకుఁ దొడంగి నిందపాలయితిని. దోషంబంతయు నాయదేకాని మేఱి యెంతమాత్రమును లేదు. ఇట్టి యకార్యంబాచరించి కులంబునకెల్ల నపకీర్తి దెచ్చితి. ఇఁకనేనీజీవనంబుల భరించి ధరాతలంబున, దలయెత్తి మెలంగఁజాల. కావున నాయందుఁ బరిపూర్ణకృపాంతరంగుడవై నీకరవాలంబుచే నాకంఠంబునరికి పుణ్యముగట్టుకొమ్ము.

వీర—ప్రభావతీ! నీవుభర్తను మోసగించి యుపపతిగూడినందులకు నీకంతశిక్ష విధించునంతటి యవసరముండదుకాని భర్తప్రాణంబులుతీసినందులకు మాత్రము నీప్రాణంబులు దీసితీరవలయును. నీయందుగలిగిన వాత్సల్యమును, కూర్మి; ప్రేమయునుద్యజించి [illegible] విధించుచున్నాఁడను. నీతల్లినిజూచికొంచెమైనను [illegible] సాహసించి నీప్రాణంబులు బాయుటకు సంసిద్ధవై యుండుము.

ప్రిభా—సోదరా యిట్టియకార్యం బాచరించి నిందపాలయిన నేను నాజననిమొగంబేరీతి జూడంగలుగుదు? అయినను నవమాసంబులుమోసి నన్నుంగని నానాకష్టంబులంబొంది పెంచి పెద్దదానిగంజేసిన యామెనొకసారి దర్శించివచ్చెద ననుగ్రహింపుము.

వీర—(మేదరినిజూచి) ఓరీ జయంతవధనుగూర్చి ప్రిభావతిని ప్రోత్సాహపరచినది నీవేయని మాకుదోచినది. కాని దోషంబుమాత్రము విశేషముగా ప్రభావతియందున్నది. కావున నామెకు మరణశిక్షయు, నీకు నీజీవంబులున్నంతవరకును గారాగారనివాసివై యుండునట్లును శిక్షవిధించితిని. (రాజభటులంజూచి) రాజభటులారా! ఈప్రభావతిందోడ్కొని మాజననినిదర్శింపజేసి పిమ్మట కింకరుల కప్పగించి యురిదీయింపుడు. ఈమేదరిని గారాగృహవాసునిగాం జేయుండు ఇదే ముమ్మాటికి నాజ్ఞ.

(12) సాంగు—సెంకరపు కాంభోజి—ఏకతాళము.

1॥ నపుడయ్యనన్నుకూడనేలు | నాకొంపదీసిబండెలోన | కళ్లకొట్లాడకుడయ్య॥ సంపుడయ్య॥

2. ఎల్లకాలమిట్లాలుండజాల | మీకిల్లుదాముకొంపదీసివాల | పిల్లలాటక్కులేదు | యిల్లాలికూతులేదు | యిలాబ్రతుకువాడ | యేటికిప్రొపుడయ్య॥ సంపుడయ్య॥

3॥ బుద్ధిలేకపాడుపనిచేసితి | నేసుగ్గులేలమిమ్ముమొఱపెట్టితి | హద్దుమీరితినున్నతన్ను | గుద్దినాపియేయరయ్య | మొద్దులాటిబ్రతుకనేల భూమిపాలసూడకయ్య॥ సంపుడయ్య॥

వెక—(తనలో) ఓరిబాబు పుట్టిమునిగిందది యీపాపకట్టెలో [illegible] న్నంతకాలం చెరలోమేపుబాలంట ఆమోదిస్తూహా అంతే [illegible] నా [illegible] హా ప్రభావతీ మహారాజా! [illegible] నాతలం యిన్నేళ్ళు చేసిసివ్వపొంచతేనుబాబు మీవంటిప్రభువులు యింతత

కుక్కవసిచ్చయేస్తారాబాబూ సిచ్చయిచ్చించాలఅన్నా నాకూయిమీా కేలయింటారు. నేచేసినపాపం అనుభవించొద్దా అయ్యో పెబావతీయెం తపుచేసితివమ్మ కోతివంటినీచిత్తం సిక్కపెట్టలేక తాగుబోతులంజకొడుకును నన్నిగందంలోనికి దింపి నాకొంపతిసావు. నీపాణాలు తీసికుంటున్నావు అయితేయేంలే నాకంటసీవేషాలు యేమంటావా సీకదెచ్చయేవారు గనుక కట్టాలుతెలవు. నోసంచేను పాణాలున్నంతకాలం గబ్బిల పెంటవాసనతోనున్న బందిలో చచ్చినట్టుపడుండాల యిదంతకేంగాని ముందునాకొంపతీసుకొన్నాను. ఓసీయీారెపిల్లా! నేటితోనికూనాకూ సరి నీమొగంనాకు కనబడదుకందా ఆనాడుసీవెన్ని సెప్పావు మావాళ్ళు ఒద్దుసుమీాఒద్దుసుమీా రాసాదెపిల్లన్నేహం! ఒద్దుసుమీాయని నాకెంతగ సెట్టాకే సీమాటయినక యెదవనై కుక్కనై గాడిదనై పందనై పాల వంటిరాచకులం చెరచినాకొంపతీసుకొన్నాను. నేనేకాదునాపలె మంచి చెడ్డలాలోచించక పొరుగోరి సంసారెపిల్లల కూడినయెదవల అందరిగతి యింతే. యిక్కడ రాచసిచ్చచచ్చిన నాకుయముడుసిచ్చతప్పకు కలిపా చ్చించిదికందా అనివొళ్ళెరక్క పాడుపనిచేయగానేసరా! యిప్పుడునాకొంపకూలిపోయింది నాకత్తి మూలపడింది నాపిల్లలు చిన్నోళ్లు పనిపాటలు సేయలేరు నాయాలిసత్తి లేనిది తడికలల్లునేర్పలేదు. అక్కొట్లుకేవిత్తో తెలిదుగందా ఓలేవుయీారెపిల్ల తిరివమెత్తయినాసిల్లలను రచ్చించకొనుము కాని యీాపెబావతిలాగ పాడుపనికి సిద్దంకాకుము. ఓరోకిపోకిరిలంజకొడకలార నాలాగులాతితెరవలబరిగి యిపత్తులపాలుకాకుడు ఓతల్లులార! నాలాటినీచోన్నికూడి కామంచేత కన్నులు మూసుగొనిపోయి లంజలైతిరిగి యీాపబావతిలాగకాక మీామానం కాపాడుకోండి చెప్పనా యింకనాబారం నీమీాదేనాను ఆపైనీచిత్తం.

(భటులు సంకెలలు దగిలించి తీసికొనిపోవుచున్నారు)

(13) సాంగు—ప్రభావతి హాయనాఘనాఅనువరుస.

1॥ హా! పాపి । నైతి । నాపతిజంపి॥ హా పాపి జారిణినైతి । శ్చ్యాకిణినై సంసారముగూలిచి ఘోరముజేసితి॥హా॥

2। లాలితరాకులంబుచెరిపితివయ్యో । యేల । నా బ్రతుకేలనాదు జన్మ ॥హాపాపి॥

3॥ జగతిపతివ్రతా । చరణములకు సాటి । లేమకదాయెంచలేములకీ యెడ హాపాపి।

(ప్రభా—(స్వగతము) పతిభక్తిమించిన నస్తువృనీజగంబునలేదను సంగతి నామనంబున నిప్పుడునాటినది. ఏదియైనను ననుభవంబులోనికి వచ్చినగాని తెలియదు. తుచ్ఛసుఖంబునకాసించి మహాదుష్కార్యం బాచరించితి. ఈనామరణంబు లోకంబున సతులకెవ్వరునిట్టి యకార్యముచేయకుండుటకై యుదాహరణమై యలరుంగాక. ఆహా! ఎంత పాపంబుగట్టుకొంటి. భర్తనువధించి లోకనిందపాలైతి. జననీజనకులారా మీరెరుగన్న మంచివంశమున సద్గుణంబులుకలదానినయి వంశమునకపకీర్తి తేజాలనైతిని. నామూలంబుగ మీకుంగూడ నపకీర్తి వచ్చినది. నేనెట్టి నంటిదాననైనను మీయందనురాగముమాత్రము లేకపోలేదు. నేటిదినంబుననే ప్రాణంబుల బాసిపోవుచుంటిని. ఇట్టి మారిక గలిగెననియు నామొకమరణదండన విధింపబడుటచే జన్మసాఫల్యము మాత్రము మనంబున నుంచుకొనుడు. కాంతామణులారా! పురాకృతప్రారబ్ధమునంజేసి నేనిట్టితుచ్ఛమగు దుష్కార్యంబాచరించి యిట్టి పాపంబు గట్టుకొంటి. మీరెల్లరును విద్యావతులై భర్తసేవయే మోక్షప్రదంబనితలంచు సద్గుణంబులను దలపోయక పుట్టినింటికి మెట్టినింటికి యశంబుగూర్చుడు. నేనుపతివ్రతనుగాకపోయినను నాయనుభవంబునజేసియిట్టి బుద్ధి చెప్పుచున్నాను. భర్తసేవవిడనాడి జారిణినయి సంచరించినందులకు ఫలం బనుభవించితిని.

వీర—రాజభటులారా! ఈమెను మాజననికడకుఁ గొనిపోయి యామెదర్శనంబుజేయించి మధ్యాహ్నంబున వధ్యభూమికిం గొనిపోయి యురిదీయుఁడు.

(రాజభటులు ప్రభావతిని దోడ్కొనిపోవుచున్నారు)

జయవర్మ—రాజకుమారా! కాలాతీతమైనది మనముగృహంబునకుఁబోదమా.

వీర—మంత్రివర్యా! నీవేగుము. నేనీసన్యాసితోసించుక సంభాషించివచ్చెద.

(జయవర్మ నిష్క్రమించుచున్నాడు)

వీర—సన్యాసివేషధరా! నీరూపంబుజూడ నీవొకసుక్షత్రియవంశజుండవని తోఁచుచుండెనని నేనిదివరకే నీతోనరియుంటిని. ఇప్పుడైననుమనంబున శంకదక్క నిజంబు వచింపఁగోరుచున్నాఁడ.

జయపా—రాజకుమారా! ఆసంగతియంతయు నేను వచింపరాదు. అందులకునన్ను క్షమింపుము. కొండొకకార్యార్థమైయీసన్యాసివేషంబుధరించితిని. పూర్వజన్మంబున నెద్దియో యించుకపాపంబు జేసికొనుటంజేసి కారాగృహమునసుండు యోగము సంభవించినది. నీకృపవలన బంధవిముక్తుఁడనైతిని. ఇంక నాకనుజ్ఞయిచ్చితివేని నేనేగెద.

వీర—ఓయీ! హితుడా! లోకంబున న్యాయాన్యాయంబులు గనిపెట్టుట మిగులకష్టముసుమా. ఏమియునెరుంగని నీకన్యాయముగఁ గారాగృహవాసంబు తటస్థించెనుగదా అందులకు నీచిత్తంబెంత పరితాపమొందుచున్నదో.

జయపా—అందుల కేనెంతమాత్రియు జింతించుటలేదు. నాప్రబ్రతుకుమాత్రము చింతలకాకరంబయి యున్నది.

వీర—ఏమి అట్లంటివి?

**జయపా—మరేమియులేదు.**

వీర—పోనిమ్ము. దానికేమిగాని నీనిజవర్తమానంబు దెలిపి నన్ను సంతసపెట్టెదవా?

జయపా—అయ్యా! అదిమాత్రము చెప్పనందుకు నన్ను క్షమింపుము.

వీర—నీవట్లనుచుండఁగా నేనేమిచెప్పఁగలను? నీకెద్దియేని యభీష్టంబుగలదేని జెప్పుము. దానిఁగూర్చెద.

జయపా—(స్వగతము) ప్రాణసంకటంబున మిత్రునిం గాంచి నాఁడు. ఇంకనాకేమికావలయును? ఆరెండు యష్టికలనయినజూచి సంతసించుచుందును. కావున వానినిప్పింపుమని కోరుదు. (ప్రకాశముగా) రాజనందనా! నాకేమియభీష్టంబులేదు. కానిజయంతుని యష్టికలు మాత్రము నాకిప్పింపుము. నాకదియే పదివేలు.

వీర—ఇదియేకదా నీయభీష్టము. అట్లనే యిప్పించెద. ఇఁకనే బోయివచ్చెద. (నిష్క్రమించుచున్నాఁడు.)

జయపా—(తనలో) లోకంబునగల యంగనలందరును పతివ్రతలవలెనే చరించుచుందురా! మూఁడుసంవత్సరములనుండి పుట్టినింటికడనే యున్న నాభార్యయు నిట్లువ్యభిచరించుచుండెనాఁబోలు. జయంతుని యష్టికలంగాని నాయత్తవారింటికేఁగి నాభార్యగుణంబులఁ బరీక్షించెదఁగాక.

(నిష్క్రమించుచున్నాఁడు.)

ఇది తృతీయాంకము.

---



# సంగీత జయంత జయపాలము

చతుర్థాంకము.

కళ్యాణపురము.

చారుమతి సౌధము.

[ప్రవేశము:—చారుమతియు, నర్మదయు]

చారు—చెలీ! నాకంటె నీవు వయస్సునం జిన్నదానవయ్యును, భర్తృసేవాపరాయణురాలవగుటం జేసి పతివ్రతాధర్మంబుల నడ్గెడింపు మనికోరితివి. అందుకు నాకెంతయు నానందంబందినది. నాకుం దెలిసినంతవరకుం దెల్పెదను. సావధానచిత్తవై యాలింపుము.

(14) పాట—చారుమతి కాంభోజి-ఆది

1॥ పతిభక్తిసాటిలేదుగా । ఓపణతిసుధాపైని । పరికింపగ॥ పతిభక్తిసాటి॥

నిరతంబుపతిసేవ । జరుపుమనసతులకు । భావమునస్త్రగార్యపతి యున్నదే॥ పతిభక్తి॥

2॥ సత్యముగాసూర్య చంద్రులుదయింపక । నగ్రత్యస్తమూనేయు జల్మిచేకూరు॥ పతిభక్తిసా॥

3॥ ఒక్కపతినాశ్రిత । యువ్రతలంద్రు । జక్కాడితుబోధించు శాస్త్రముల గు॥ పతిభక్తి॥

తే॥ గీ॥ కురూపుడైన జారుండైనం ♦ గూళయైన
విటుండైయైనను మరి యవి ♦ వేకయైన
దరుణి కాత్మనాథుండు సుమీ ♦ దైవసముగు
వానిసేవయే తలంప సౌ ♦ భాగ్యమలివ,

పతి యెట్టిదుర్మార్గుఁడయినను నాతని దైవంబునలె భజించెడి కాంతనే పతివ్రతారత్నంబని యందురు.

సీ॥ సకలసౌభాగ్యకా ♦ సారంబునకు రాజ
హంస తలంపఁగా ♦ నాత్మధవుఁడు
అంచితానంద సౌ ♦ ఖ్యాంబుధి నోలలాడఁ
బతికదా పూర్ణచం ♦ ద్రాకరుండు
సంతాపదావాగ్ని ♦ శాంతింప నిజభర్త
యేకదా ఘనవృష్టి ♦ జేసెవాఁడు
సంసారమను మహా ♦ సాగరమ్మున దేల్చు
నాకను సరుదెక్కా ♦ నావికుండు

తే॥ గీ॥ సకలమంగళములు గూర్పఁ ♦ జాలువాఁడు
దలఁపగా ప్రాణనాథుఁడే ♦ తరుణికెప్పు
డింతనచింపగా నేటి ♦ కెంచిచూడఁ
దోయజాక్షికిభర్తయే ♦ తోడునీడ.

సీ॥ దరిలేనిదుఃఖాబ్ధి ♦ దరియింపఁజేయఁగా
భర్తసేనయొకద చూ ♦ పట్టునావ
స్వర్గపురాంతర ♦ సౌధరాజమునెక్క
రమణుసేనయొకదా ♦ రాచబాట
సహధర్మచారిణీ ♦ సద్వ్రతమ్మునకెన్న
నాత్మనాథునిసేవ ♦ యాలవాల
మతిపాపసముదయా ♦ రణ్యము జెక్కంగఁ
గోమలాంగునిసేవ ♦ కులిశధార

తే॥ గీ॥ సకలకార్యనిర్వాహక ♦ సాధనంబు
ప్రాణకాంతుని నిజపాద ♦ పద్మసేవ

యుంచితానందమునుఁ గూర్చు ♦ సతియె యెప్పుడు
ప్రాణకాంతుని నిజపాద ♦ పద్మసేవ.

పతిమనంబెల్లఁ జూచునో యదికినుఁగాని యాగ్రహకారంబు నటించుచు. హరిగాథలాలించుచు, పతిగుణంబుఁ బూజించుచుఁ గాలంబుగడిపెడి కాంత పతివ్రతయనంబరఁగు. మఱియు సద్గుణంబులు గల వధూటి

తే॥ గీ॥ ఉన్నదానికి సంతృప్తి ♦ నొందుచుండు
నెల్లపూజలు సేయుచు ♦ నెగడుచుండు
నఖిల సాక్షిజనైక హృ ♦ ద్యాస్పదమ్య
సుగుణగణనీయ యగుచుండు ♦ జగతియందు.

తే॥ గీ॥ అత్తమామలయందును ♦ బత్తిగలిగి
మఱఁదలయెడ సంతతము ♦ తక్కరుణఁ బూని
భృత్యజనముల నెప్పుడు కో ♦ పింపబోఁక
ఉభయకులములకు సుకీర్తి ♦ యొదవిత్తెచ్చు.

పరపురుషులు సోదరులుగను, పరులధనంబు తృణంబుగను, ఖతికించుచుండును. ప్రాణధవుని పదసేవాపరాయణురాలు ప్రాణహానికైనను నోర్చుఁగాని మానహాని కోర్వదు. పతిసేవచేయఁదలంపని నాతికోతిగాని నాతిగాదు. ఒకత్రుటికాలంబయినను పతినెడబాయక యతఁడెన్ని యిడుమలఁ బడుచున్న నవియెల్లఁ దానును బడుచు నీయశంబునందవలయును. పతివ్రతభర్తకన్న ముందుగా నిద్రలేచి యతనిపాదంబులకు నమస్కరించి, యత్తమామల చిత్తంబున ననుసరించి, గృహకృత్యంబుల నెల్లదీర్చి స్నానంబాచరించి, చక్కనిచేలంబు ధరించి మంటంకబొసఁగ్చి యతిథులం బూజించును.

నర్మ—సఖి! చారుమతీ! పతి ఏరిదేవుండై యుండెనేని సతియేమిచేయవలయును?

చారు—(స్వగతము) ఆహా! ఈమె చక్కని ప్రశ్న యడిగినది. ఇందుకేమి ప్రత్యుత్తరంబిత్తు ఈప్రశ్న నాహృదయంబంతయుగలంచినది. చిరకాలంబునుండి నిజపాదాంబుజదర్శనంబీయని నానాథునిజ్ఞప్తికిదెచ్చుచున్నది (ప్రకాశంబుగా) నర్మదా! సాధ్యమయినంతవరకుభార్యయొక్కమనము భర్తనె బాసియుండరాదు. అట్టిది తటస్థించెనేనిపతివ్రతయగుకాంత యొక్కమనము బుద్ధులుమునుపక, తాంబూలచర్వణమాచరింపక పలికింపక కనులుమూచుచు దినంబులు గడుపుచుందురు.

నర్మ—ప్రియసఖి! నేడు నీయూలంబున నీపతివ్రతాధర్మంబు అగపడఁగొంటివి. నాచిత్తంబునకెంతయు నానందముగూర్చెను. ఇంకనొకటియడుగఁదలంచితిని. పతివ్రతయగుకాంత కెప్పుడును స్త్రీబలంబుకంటెపైనబలంబెక్కుడుగనుండునని జనులువచింపుచున్నారు. ఇదినిజమేనా

చారు—అందులకు సందియమేమి? ద్రౌపదీదేవి ప్రమాలింపలేదా. మున్ను కౌరవులామెను నిండుసభయందు వస్త్రములొల్చుచుండగా నామె శ్రీకృష్ణుని ప్రార్థింప నతండు కృపాంతరంగుండై రక్షించెను గదా.

నర్మ—నీవుచెప్పినమాట నిజంబే.

చారు—భర్తనువిడనాడి కాలంబు గడుపుసతిబ్రదుకు బ్రదుకే కాదు. రమణీ! నాయవస్థను నేనేమని చింతింతు. నాభర్తసందర్శనమాచరించి నేటికిమూడుసంవత్సరములైనది. అక్కటా! భర్తనుజూడక నేనెన్నిదినంబులిట్లు కాలంబుగడపఁగలను? భర్తయేకదా భార్యకుదైవమని యెఱింగియుండుదును. అట్టిపతి నన్నుఁజూడక యిన్నిసంవత్సరంబు లున్నయప్పుడు నేను జీవించుటవలన ఫలంబేమి? ఛీ! నిజము చెప్పుమంటివిని ఇంక కొంచెము దినములలో నాభర్త నన్నుఁజూడకయున్నచోఁ బ్రాణంబులు బాయుటకు నిశ్చయించియుంటి నట్టి బ్రదుకుటకంటె ప్రాణంబులఁబాయుటయే మంచిదని నాచిత్తంబునఁదోఁచినది.

నర్మ — చెలీ! కాలంబెప్పుడును నొక్కతీరుగనుండదు. చీకటులుపోయి వెన్నెలలు వచ్చునట్లు దుఃఖములం బాసి సౌఖ్యంబులందు దినంబులువచ్చును కావున మనంబునఁ జింతపడియుండకుము. నీతోవెనుక నొకయోగిని నీభర్తను కొలదిదినంబులలోనే చూడగవలని వక్కాణించియున్నది. మహాత్ములవాక్యంబు లసృతంబులుకావు. నీవు నీభర్తను త్వరలోనెచూడగలవు.

చారు — సఖీ! యెక్కడిమాటలు. ఆయోగినిచెప్పి యనేకదినంబులాయెను. ఇంతవరకును బ్రాణేశ్వరుని జూడనేలేదు. భగవంతుఁడు నానొసట నిట్టువ్రాసియుండఁగా నేరువిధంబున నేలజరుగును.

నర్మ — చెలియా! చింతింపకుము భగవంతుఁడు నీయెడద్వరలోనే కృపజూపనున్నాఁడు. (ఇంచుకయూరకుండి చాలప్రొద్దుపోయినది ఇంక నేగృహంబునకేఁగెద.

చారు — అట్లనేపోయిరమ్ము.

(నర్మద నిష్క్రమించుచున్నది)

చారు — (స్వగతము) అక్కటా! నాయవస్థను నేనేమనిచింతింతు. తోడికాంతలెల్లరును దమభర్తలంగలసి సౌఖ్యంబందుచుండ నేనిట్టి దుఃఖంబుననుభవించుచుంటి. వారిమధ్యంబునఁ గూర్చుండుటకే నాకు సిగ్గగుచున్నది. అయ్యో! భగవంతుఁడు నాబ్రతుకిట్టిదిగాఁజేసెను. ఇట్లగునని కలనయినదలంపనైతిని. భర్తసేవలాచరింపుచు దోడికాంతలెల్లఁ బొగడునట్లు యశంబునందుదునని దలంచితినిగాని యిట్లగునని యెన్నఁడును దలంపనయితి. ఇబ్భంగి నింకెంతకాలము గడపుదు?

తే॥ గీ॥ దీపకళిగానరాని మం ♦ దిరముభాతి
శారికారావములేని పం ♦ జరముమాడ్కి
భవ్యపైవంబులేని గ్రా ♦ మంబువగిది
కాదెభర్తచెంగటలేని ♦ కాంతబ్రతుకు.

శ్రీ [illegible]
[illegible]

నన్నుజూచిన కాంతలెల్లరు బరిహాసింపుచుందురు. (ఇంచుకయూరకుండి) హా! మనోహరా! నావలన నేరంబేమి? నిన్నువిడనాడి యీకలి నిన్నివత్సరంబులుండన్యాయమా? అగ్నిసాక్షిగవివాహంబైన నాయెడ నింతనిర్దయవహించుటకునావలన దోషంబేమి? నిరంతరము నీనామమే దైవమంత్రమువలె హృత్పీఠకయందుంచి భజించుచున్న నాయందిప్పుడయినను కృపవహింపవా? ఇన్నివత్సరంబులు విడనాడియుండి నవో నాబ్రతుకేమగునోయని నీకుందోచలేదా? అహర్నిశంబులు నీపాదసేవనొనరించి నన్ను ధన్యగాఁ జేయుమని యాసతోనుంటినిగాని యీకలిజేయుదువని యున్నఁదునుకొనలేనయితిని. నీయెడలేనట్టి నాబ్రతుకేల కాంతల కెప్పుడును బతిసేవయే కదా సకలసౌభాగ్యసంపత్ప్రదంబు భార్యను హింసపెట్టుటనీబోటి పుణ్యాత్ములకుందగునా (ఇంచుకయూరకుండి) హా! దైవమా! నేనీకింత బరువయితినా. నిరంతరమునీనామస్మరణం బాచరించుచున్న నన్నుకరుణతోఁ జూడకుండుట పాడియా. నా మనోహరసందర్శన మాచరించునట్లు నీవుసేయలేవా? నాయందిట్టి నిర్దయవహించుటకు నేను నీకేమి లోపంబుగావించితిని తండ్రీ! గోపాలకృష్ణా! నీవేదిక్కని మొఱపెట్టుకొన్న దీనజనంబులననేకుల రక్షించితివి నామొఱాలింప వేమి కారణము?

సీ॥ కోపమాలేక నా ♦ పాపమా నన్నుసం
తాపంబెట్టంగనో ♦ దైవరాయ
ఖేదమానీకేమి ♦ వాదమానాతోడ
ఖేదముం గూర్పంగ సాధువంద్య
హాసియా నీకిది ♦ దోసమా నాంగుది
యూసున జూడంగ ♦ భాసురాంగ
నేరమానాయట్ల ♦ భారమా నేనని
చారమున్ గూర్పంగ ♦ సదయహృదయ

తే॥ గీ॥ యింతనంతను గూర్పంగ • స్వాంతమందు
దలఁపుఁ బూనుట గడుమంచి • దానలంప
బోనివే యిప్పుడైన సం • పూర్ణ కృపను
పరమ కరుణాస్వభావ గో • పాలదేవ.

అయ్యో! నాసంతాపంబులేనిన్ను వేడికొనుటలయ్యెకాని నీకు గృపలేనప్పుడెట్లు నాయందుదయబూనుదువు. అదియుంగాక బ్రహ్మ నానొసట నిట్లు వ్రాసినాఁడు. అది యనుభవింపకనాకుఁ దప్పునా! దానినిదప్పించుట కెవ్వరికయినను దరంబగునా! (ఇంచుక యూరకుండి) వెనుక నొకయోగిని నాకడకు వచ్చిచింతించుచున్న నన్నుఁ గాంచి "రమణీ! నీవు నీభర్త రాకకయియెదురుచూచుచు జింతించుచుంటివి. నీమనంబున నున్న కోరిక దివ్యదృష్టిని నేగనుఁగొంటి. నీభర్తసందర్శనంబు త్వరలోనే చేయగలవు! నీమశుభంబు లొనగూడదు" నని వచించెను. ఆహా! ఆయోగినిపల్కులుకూడ మిథ్యయయ్యెను గదా! ఆమె వచించి యిప్పటికి వత్సరంబైనది. ఇంతవరకును నాతని జూడనే లేదు. నేనింక నెన్నాళ్లుండఁ గలను. (ఇష్టదైవతమగు కాళీదేవి నుద్దేశించి) తల్లీ! దుర్గామహాదేవీ! నిన్ను నాయిలువేల్పుగాఁ బూజించుచుంటిని. నాయందు నీవు కరుణవహింపనయితివిగదా. ఓతల్లీ! భగవతీ! వేయేటికి నీవునాయందుఁగరుణబూని నన్ను నాభర్త సందర్శనమాచరించునట్లు చేయకపోతివేని నేనుబ్రాణంబులు బాయుట నిజంబు ఇదే ముమ్మాటికిని బ్రతిజ్ఞచేయుచున్నాను.

[అంత నేపథ్యమున]

భక్తులారా! చారుమతీ! నీభర్త యిచ్చటికింక మూడుదినంబులలో వరుదెంచును. నామాటనమ్ముము. నీభక్తికిసంతసించితిని. నీకుడిహస్తంబుతో విగతజీవునను స్పృశించితివేని సజీవులగుదురు. ఈవరంబు నీకొసంగితిని. మనంబునఁ జింతదక్కియుండుము.

చారు—ఆహా! ఏమినాభాగ్యము. భగవతి నాయందుఁ బ్రసన్నయైనది. నాకు వరంబుగూడ నొసంగెను. నేమకదా నాకానంద మబ్బినది. ఇంక నేనుజింతవీడి మనోహరపాదసందర్శనంబున కెదురు చూచుచుందు.

(నిష్క్రమించుచున్నది)

ఇది చతుర్థాంకము.





# సంగీత
# జయంత జయపాలము
## పంచమాంకము.

---

చారుమతి సౌధము.

(చారుమతి—జయపాలుడు ప్రవేశము)

(15) సాంగు—చారుమతి కేదారిరాగము-రూపకము.

1॥ ధన్యురాలనైతినివిభో । దర్శనమున ప్రాణనాథ । మాన్యచరిత్ర నినుగంటిని । మానినినైతి ॥ధన్యురాల॥

2॥ ఆయుమాకటాక్షవిభవ । మందితిసుఖములజెందితి । మాయుకే మిముకనుంగంటి । మహిని వెలసితి॥ధన్య॥

3॥ చిరతపంబుజేసియుంటి । వరదర్శనమునుగంటిని । సిరులగంటిసౌభాగ్యము । జెందియుంటిని॥ ధన్యురా॥

చారు—సీ॥ ఇదికదా సుదినంబు ♦ కుదిరెనినాచిత్త
సంతాపమెల్లను ♦ సమసిపోయె
ఇదికదా సుదినంబు ♦ మదిరాక్షులందున
వెలసినకీర్తితో ♦ మెలగగంటి
ఇదికదా సుదినంబు ♦ మునివారిపాదముల్
భజియించినందుకు ♦ ఫలముగంటి
ఇదికదా సుదినంబు ♦ మదనసుందరమూర్తి
నౌనినుగాంచు ♦ భాగ్యంబుగంటి

తే॥ గీ॥ చేమి చెప్పుదు నా భాగ్య ♦ మిప్పుడు నీవు
వే విధముల [illegible] ♦ జూచినావు
ధన్యనైతిని [illegible] ♦ [illegible]
గలరే మనుజ [illegible] పుణ్యులు ♦ క్ష్మాతలమున.

మనోహరా! భగవదీయానుభావమిక సంపూర్ణంబునంజేసి నాకెంతయో యానందము గల్గినది. [illegible] నేడిమా మనస్సారంబులైనది. [illegible] విరామసంబట్టుననుభవించె. మిమ్ముఁ [illegible] నాటను [illegible] యుగము గాఁ గడపుదు మిమ్ముఁ [illegible] వేచియుంటిని. నన్నీరీతి విడనాడి యుంటట [illegible] గల పడఁతికి [illegible] నిలువంబులేదుకదా. మీరు నేఁడెట్లో [illegible] గాయుటకు సంసిద్ధనైయుంటిని.

తే. గీ. కాంత [illegible] ♦ గలవు [illegible]
జేయఁగా నోఁచితిని మీ ♦ సేవ కాంత
లందున [illegible] బొందఁగా ♦ [illegible]
కలరె మనుజ [illegible] ♦ క్ష్మాతలమున.

జయహా—రమణీ! [illegible] మహారాజకుమారుండగు జయఁడెవఁడు? [illegible].

తే. గీ. మరువఁగాఁ జేయఁ జాలదు ♦ భాగ్యభోగ్య
ములను; [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
స్నేహమెంతయుఁ జాలదు ♦ నీరజాక్షీ.

శా. అమిత్రు [illegible] ♦ [illegible]
భూమిన్ సంతతము [illegible] ♦ [illegible] ముందు స

తెప్పిర్మఁ బడిలిపేయి చెప్పఁగనో ♦ బెంగస్థిరో యిప్పుడో
హా! మిత్రుండు గతించె; నస్త్రంబుల చిం ♦ తాంబోధిలో ముంచెనూ

తద్విమ్మఁడే! నాకును జగమంతయును నిస్సార మిత్రత్వమును వర్ణించుటకు శేషునకైనను దరముగాదు. ఇందే నొక్క శయ్యాతలంబు సందేహించవలెను. భుజించిన నొక్క [illegible] భుజింపవలెను. ఒక్క త్రుటికాలంబయినను మే మొక్కనిని గాంచెనొ యెరుగము. మామిత్రత్వమునకు భంగము కలుగఁజేయుటకెవరి యుండిరో యున్నారో ప్రియతనయు లాచరించ తుదకు వ్యర్థపడియున్నదైరి.

మ॥ ధరణీపాలుని పుత్రిని గలిపె మో ♦ హంబార భూమిఁ నిరం
తరముఁ గాలముబుచ్చుచుంటి; సకిటా ♦ తప్పొంగిరో యిప్పుడా
వరమిత్రుండు గతించుటఁ నిన్నుగఁ ♦ భావించి యేతెంచితిఁ
సరసీజాసన నామనేరము గృహ ♦ సైరింపుము వేడెదన్

చారు—నాథా! మీరిట్టిమాట పలుకఁదగునా? మీపాద సేవకురాలను గదా.

జయపా—తే॥ గీ॥ ఎన్ని నాళ్ళులాయను కదా ♦ యిలసినన్ను
గాంచి; యాత్మ కాసంతము ♦ గలిగెనాకు
నిన్ను వీక్షించుచుంటిని ♦ సరసాక్షి
తప్పునైన సైప వేడెగాం ♦ దగవో నిన్ను

రమణీ! [illegible] నిన్నన్ని [illegible] దుఃఖములపాలుజేసి నపారుండ. నాకయి యెంతయు [illegible] గదా.

చారు—నేనందిన మాటలు [illegible] వివాహసంస్కారంబున పలికితిని. మీపాదసేవయె [illegible] తలంచితిని. అదియే నాకోరిక. ([illegible]) నాథా! పనికేమిగాని మీకేఁ [illegible] గారణంబు గదన్నా!

జయపా—ఆకారణము చెప్పఁదగదు. ఈకలికాలంబున నావిధాత.

తే॥ గీ॥ మూల్గుచును మూలఁగూర్చుండు ♦ ముసలివాండ్రె
పెక్కువత్సరంబులిల జీ ♦ వింపజేయు
సుందరాంగుల గూడి యా ♦ నందమందుచు
యౌవనాంగుల కిడుచుండు ♦ సకటచావు.

మఱియు తే॥ గీ॥ బిడ్డలను డబ్బుకాసించి ♦ విక్రయించు
వారు; జారునిపొందుకై ♦ పతులఁజంపు
వారు; జన్మబునందియు ♦ న్నారు జగతి
కట్ట! యేమిచెప్పుదు కలి ♦ కాల మహిమ.

చారు—(తనలో) నాథుండు చెప్పిన రెండువాక్యములందు విశేషార్థంబు స్ఫురించుచున్నది. ఈయనయిట్లు వచించుచుట కేమికారణమోకదా. (ప్రకాశముగా) మనోహరా! మీరు చెప్పిన రెండవవాక్యంబునఁగల యర్థంబు నాకుఁ దెలియుటలేదు.

జయపా—తరుణీ! అందు విశేషార్థ మేమియునులేదు. ఇక్కలికాలంబున నట్టి కాంతలుండిరని చెప్పితిని.

చారు—ప్రపంచంబునందుగల వారందరునట్టివారనియేనామీ యభిప్రాయము లేక సద్గుణంబులుగల సతీమణులుకూడ గలరనియా!

జయపా—సద్గుణంబులు గలవా రరుదని నాయభిప్రాయము. (ఇంచుక యూరకుండి) సతీమణీ! ఆప్రసంగమంతయు నిప్పుడేల? మార్గాయాసంబున డస్సియుంటిని. కావున నిప్పుడు శయనించి బడలికవాపుకొందును. (శయ్యపైఁ బరుండి) మదిలో ఈమంచముక్రిందనుంచిన మూట నంటకసుమీ (అని నిద్రపోవుచున్నాడు)

చారు—(స్వగతము) మనోహరుండు వచ్చుటంజేసి నామనంబెంత సంతోషమునుపొందెనఁగ. భర్తకు సేవజేయుభాగ్యంబు నేటికి ల

ఘించినదికదా. (ఇంచుకయూరకుండి) నాథునికినిద్రపట్టినది. ఈమంచముక్రిందనున్న మూట ముట్టవలదని నానాథుడు వచించె. ఇందేమియున్నదోకదా. మూటవిప్పిచూతునా. అట్లాచరించితినేని నాథునాజ్ఞనుల్లఘించినదాన నగుదు. అట్లుగాదు. నాథుండు నాకొరకేదియో తెచ్చియుండి పరిహాసంబున నట్లు పలికియుండును. కావున చూచెదను. (అని మంచముక్రిందనున్న మూటవిప్పిచూచి) ఏమిదీ ! ఆశ్చర్యముగనున్నది. అస్తికలమూట నేటికిదెచ్చెనోకదా నాథుండు నాకొరకేదియో తెచ్చెనని యాసపడితిని. తుదకవి యస్తికలయ్యెను. కానిమ్ము ఇదియెప్పటివలెనే మూటగట్టి పరుండెదను. అని యట్లుచేయుచున్నది.)

మంచముక్రిందనుండి జయంతుండు లేచుచున్నాడు)

జయం.—(కోపముతో)

పంచామరము.

భయంబులేకనీవునాడు ♦ భార్యగూడి యిట్టులన్
శయాతలంబునందు నిద్ర ♦ సంతసంబుజెందుచున్
నయంబటంచు నెంచి పండి ♦ నావెదుర్కదాథమా
రయంబునన్ ఖరాసిచేత ♦ బ్రాణమూడదీసెదన్.

ఓరీ! మిత్రద్రోహీ! ఎంతకార్యం బాచరించితివిరా! నాస్నేహమువలదని నిశుదొర్సిపుచ్చినను సిగ్గులేక నావెంటవచ్చి యిట్టిద్రోహకార్యం బాచరించితివా. నిన్నునమ్మి నేనెంతమోసపోయితిని బాల్యంబాదిగ నావెంట జరించుచుండ గపటంబెరుంగనివాడవని తలంచితిని. గాని యిట్లెన్నఁడు దలంపనైతినిగదా నీదుర్వర్తన సంబంధము మొన్న వేశ్యతో సంభాషించినప్పుడే తెలిసినది. ఓరీ! దుష్టాత్మా! నీకామము దీర్చుకొనుటకు స్నేహితునిభార్యయే కావలసివచ్చెనా. ఔరా! ఎంత పనిగావించితివి. ఓరీ! పాపాత్మా! పరాంగనలను రమించుటకేనా బ్రహ్మ సృష్టించినది. ఇట్టికార్యం బాచరించుట పాపంబనియైనను నీమదికిం

దోంచలేదా. ఆవేశ్యను నేనుగోరినప్పుడు పరాంగననుగూడుట పాపం బని చెప్పు నాకెన్నియో బుద్ధులుగరపెను. సిగ్గులు కాలిపోయినవా. అప్పుడు మోహాంధకారంబున మునిగియున్న నాకా నీతులు దోచునా (ఆలోచించి) ఇట్టి యకార్యమాచరించిన యీపాపాత్ముని మరియకర వాలంబున ఖండించి కృతార్థుడనయ్యెద. (విజయపాలుని ఖండంబు నకై వారునుపంజూచి) హా. మోసకార్యమాచరించితిని. (నలుదిక్కులుచూచి) ఇదియంతయు మాయగందోచుచున్నది. ఈకాంత నా భార్యకాదే. ఈమందిరము మాయత్తవారిదికాదు. (చచ్చినజయపాలు నిజూచి) హా! జయపాలా! మిత్రశేఖరా!

(16) పాట—జయపాలుడు-నీలురాగము- రూపకము

1॥ చంపితినామతిలేక । సఖా॥ చంపితినామతి॥
మోహముచేతను । యుగ్రముదాలిచి॥ చంపితినామతి॥
2॥ నాసతియనుకొని । మోసముపొందితి । హాసిగగోపము పట్టగజా
లక॥చంపితినా॥
3। ప్రాణసఖుని నీప్రాణముదీసితి । నీకుహితుడయితిని తెలివిదొరగితి
॥చంపితినా॥

తే. గీ॥ నాదుభార్య పట్టుననే ♦ నాదటంచు
కఠినగత్తివిగంబంబు ♦ గొనినాడ
కట్టా! మతిలేనిపాపంబు ♦ గట్టుకొంటి
నింక నేమందు చింతింతు ♦ నెందుమందు.

అయ్యో! కోపంబుచే నొకంత తెలియకనిట్లు చేసితిగదా, మిత్రహననంబు గట్టుకొంటి. సభారావనిన్నెట్లు సహితులనుబుట్టుండియు నాతో
తే. గీ॥ స్నేహమొనరించినస్త్రులు ♦ దేవిరాంక
నెంతలేనిభాతిని సంత ♦ రించినాడ.

నీవె నా ప్రాణమంచును • నెంచినాఁడ
పాపినై నీదు ప్రాణంబు • బాపినాఁడ.

నీకుమిత్రుండనై నిరంతరమును నీతోఁ జరించుచు సంతసంబునఁ గాలంబుగడపుచు దుదకు నీప్రాణంబులుగూడ బాపితినిగదా. నీవంటి మిత్రుని నాకు వేయిసంవత్సరంబులు తపం బాచరించినను దొరకునా. అక్కటా! చేతులారఁ జంపుకొంటిని. (ఇంచుక యాలోచించి) ఆహా! యీమందిరంబునకు నేనెట్లువచ్చితినోకదా. ఈమె వీక్షింపగా జయపాలుని భార్యవలెనే తోఁచుచున్నది. ఇపుడు నేనేమిచేయుదు? హా! భగవానుండా! నాచేత నెట్టిమహాకృత్యం బాచరింపఁజేసితివి. (పరికించి) అదిగో! ఆమె నిద్రనుండి లేచుచున్నది. (భయమును నభినయించుచున్నాఁడు)

చారు—(నిద్రలేచి) మార్గాయాసంబున డస్సియుండుటచే నాథుండింకను నిద్రించుచునేయున్నవాఁడు. (అతనిపరికించి) హా! ఏమిది? ఇరువురము గలసి శయనించియుండి, నేనుమాత్రము నిద్రలేచునప్పటి కీతనికంఠము నరకబడియుండెను. అయ్యో! నా ప్రాణనాథునకేమని వగతు. పెక్కువత్సరంబులనుండి నిజనాథదర్శన బీయని మనోహరుండరుదెంచె. ఇంక నాతని సేవచేసి కృతార్థురాల నగుదునని తలపోయుచు సంతసించుచుండగా నాకిట్టియనర్థరాఁజెల్లునే మనోహరా! మీకోమలశరీరము నెట్టిగతిలోఁ జూడవలసివచ్చెను. దౌర్భాగ్యురాలనగు నాతోఁగూడి యుండుట కిష్టములేక దివంబలంకరించితిరా. నాకు విధిరానున్నదో నింతముప్పు వాటిల్లకుండునేమోకదా. ఒకదినంబయినను మీపాదసేవ జేసి యెరుంగనుగదా. పాపాత్మురాలనగు నాకాభాగ్యముగూడ లభించునా! (ఇంచుకయాలోచించి) అక్కటా! కంఠము నరకబడియుండుట కేమికారణమోకదా. ఏదుష్టాత్ముఁడీసౌధంబు బ్రవేశించి యిట్టిఘోరకృత్యం బాచరించెనో యెఱుఁగరాదు. (ప్రక్కదిక్కి జయపాలునిజూచి) ఓరీ

దురాత్మా ? నీవెవ్వఁడవురా! అర్ధరాత్రంబున నాసౌధంబుఁజొచ్చి నిదురించుచున్న మన్నాథునికంఠంబునఁజికిలితివి. దుర్మతీ! నీవిట్టియకార్యమాచరించుటకుఁ జేతులెట్లాడెనురా! నామనోహరుఁడు నీకేమియపకారం బాచరించెను. ఎంతనిర్భీతితో నంతఃపురము జొచ్చితివి.

జయం.—(భయము నభినయించుచు) కాంతాశిరోమణీ! నేనేమిచెప్పుటకును నోరాడకున్నది. నీనాథుని నే ననంగసఖుండ. నాయభిధానంబు జయంతుఁడందురు. నేను మాయత్తవారింట భార్యాసహితుఁడనై నిద్రఁజెందితిని. ఇక్కడ మేల్కాంటిని. ఆమాయయేమియో నాకుఁ దెలియరాదు. ఇపుడు నేనునాసఖుఁడనన్ను వచించి, నాభార్యపజ్జను జేరినాఁడని తలంచి, కోపావేశంబున నొడలు తెలియక యిట్టియకార్యం బాచరించితిని. నన్ను నీవేశిక్షవిధింపఁజేసినను సంసిద్ధుఁడనై యుంటి. నీకుభర్తృశోకంబు దెచ్చిన యీకఠినాత్ము నీకరవాలంబుచే గుత్తుకనఱికి పుణ్యముగట్టుకొమ్ము.

చారు.—ఓయీ! రాజకుమారా! నీవు మారాజకుమారుఁడవే. నాప్రాణేశుని కనుంగు సఖుండవనికూడఁ దెలియును. కాని, నా మనోహరుండు నీవుగతించితివని వచించినాఁడు. గతించినవాఁడవు తిరిగి యెట్లువచ్చితివి?

జయం.—సోదరీమణీ! నేనెఱింగినంతవరకు నిజంబు బల్కెద. మాయత్తవారింట నిద్రించితిని. ఇచ్చట మేల్కాంటి.

చారు.—(తనలో) ఇదియాశ్చర్యముగనేయున్నది. (ఆలోచించి) ఇందుకునేనాలోచింపనేల. శ్రీమహాదేవి నాయందుఁ గృపాంతరంగయైమరణించినవారిపైన నాకుడిహస్తంబు మోపినవారు సజీవులగుదురని వరంబిచ్చెనుగదా. ఆవరప్రభావంబున నానాథుని జీవింపఁజేసెద. (ప్రకాశముగా) రాజనందనా! నీవు చింతపడకుము. నీకు మిత్రుఁడును, నాను

బ్రాహ్మీశేశ్వరుఁడు నగు నితనిని దృటిలో శ్రీవింపఁజేసెదను. (అని తనకుడి హస్తముచే జయపాలుని స్పృశించుచున్నది)

[అంతట జయపాలుడు లేచుచున్నాఁడు]

జయపా—(కన్నులు నులిమికొనుచు) రమణీ! నిద్రించుచుండినన్ను మేల్కొలిపితివేల? (అని పక్కనున్న జయంతుని విలోకించి) ఏమిది! ఆశ్చర్యముగనున్నదే! ఓయీ జయంతా! మరణించిన నీవు భూతంబవై వచ్చితివా!

జయం—నాచే వధింపఁబడిన నీవును నల్లీనచ్చితివా!

జయపా—(తనలో ఇదివింతగానున్నది మరణించిన యీతఁడు మరల నెట్లుబ్రతికెనోకదా, నాకు భీతికలుగుచున్నది.

జయం—మిత్రమా! ఏమి యాలోచించుచుంటివి? నేను నీసఖుండనగు జయంతుడనే (అని సమీపించుచున్నాఁడు)

జయపా—నీవు భూతమువలెఁ దోచుచున్నావు. నన్ను సమీపింపకుము. చచ్చిపోయిన నీవుమరల నెట్లువచ్చితివి.

జయపా—నేను చావలేను. నాచే నీవిప్పుడు చంపఁబడి మరల నీభార్యాపరిభావంబునంజేసి బ్రతికితివి.

జయపా—(తనలో) ఈసంగతినాభార్యనే కనుఁగొందు (చారుమతిని విలోకించి) రమణీ! ఏమిది? ఇదియంతయు నాకద్భుతంబుగఁ దోచుచున్నది.

చారు—మనోహరా! మీరు నిద్రించెడు సమయంబున మంత్రముక్రిందఁ బెట్టిన మూటనంటవలదని వచించితిరి. కాని నేనూరకుండక నాకేమి తెచ్చితిరోయను నాసచే దానినివిప్పి యందస్థికలు జూచి, మరల నెప్పటివలెనుంచి నిద్రించితిని. పిదప నీజయంతు డెట్టులోవచ్చియీశవంబు నరికి చింతించుచు నిలబడియుండ నేను మేల్కని యాతని

గాంచి మిమ్ములజంపుటకు గారణం బడిగితిని. అందుల కాతడు తన భార్యపజ్జను మీరుపరుండిరనుతలంచినస న్నిట్లుచేసితినని చెప్పెను. అంత టనేను నాకు గాళీమహాదేవి యిచ్చిన వరప్రభావంబున మిమ్ము బ్రతికిం చితిని. ఆతండును నట్లులేబ్రతికెనని నానమ్మకము.

జయపా—(తనలో) ఏమీ! నాతరుణిప్రభావము (ప్రకాశ ముగా)

శా॥ నీమూలంబునఁ జూడగల్గితిని నా ♦ నెయ్యంపు మిత్రోత్తముక్
భామా! చచ్చినయట్టి మమ్ముబ్రతికిం ♦ పంజేసి నావీనహా
నీమహాత్మ్యము నెన్నగాను దరమా ♦ నేమాకు వీక్షింపగక్
భూమిక్, జూడగలేమునుమ్మొచట ని ♦ న్నుంబోలు రామామణిక్.

(17) సాంగు—జయంతుడు_వినుతసుగుణశీలా అనువరుస.

1॥ బ్రతికించితివమ్మా నీపతినినన్ను సాధ్వీ॥ బ్రతికించి॥ సతులపతివ్రతవు నీవు సాధ్వీపొగడదరమే॥ బ్రతి॥ గాళీకృపచేనీదగు కాంతుబోచ్చి నావు। భూరిమహాత్మ్యముచే ననుబ్రోచినావునీవు। యీధారుణిలో నీకుసాటి తన్వులందుగలరే॥ బ్రతికించితివమా॥

2॥ పుట్టినవంశంబునకునా । మెట్టినకులమునకు । నీయట్టికీతిఁదెచ్చినట్టి। యంగనలిలగలరే। ఓపట్టినీకుజేయువాడ వందనములు గొనుమా । ॥బ్రతికించితివమ్మ॥

జయం—కాంతాశిరోమణీ! ప్రాణంబులఁబాసిన మమ్ముసజీవు లుగఁజేసి, మామిత్రత్వమును మరల గలిపిన మహాపతివ్రతవగు నీకు నమస్కరింపుచున్నాను.

(నమస్కరించుచున్నాఁడు)

(జయపాలునిజూచి) మిత్రమా! నేనేకారణంబున మాయత్రాగృహంబున నరకబడితిని?

జయపా—అదియంతయు నీకుఁదరువాత రహస్యంబుగఁ దెలిపెద. ఇంకమనము పూర్వపుభాతిని స్నేహితులమైతిమి. అదియేనాకుఁ బదివేలు. ఇంకమనకేమి కావలెను?

జయం—ఇంకఁ గావలసినదేమున్నది. అయిననిట్లగుఁగాక.

తే॥ గీ॥ తరుణులెల్ల సన్మార్గ వ ♦ ర్తనము గలిగి
పుణ్యశీల యీామెవలె నొ ♦ ప్పుదురు గాక
న్యాయమన్యాయమెఱిఁగి భూ ♦ నాథుఁడెల్ల
ప్రజల నేలుచుండునుగాక ♦ భవ్యకృపను.

(అందరు నిష్క్రమించుచున్నారు)

ఇది పంచమాంకము.

సంపూర్ణము.



# బాలవితంతు విలాపము

జాలిపుట్టించు పద్యములు, బాలవితంతువుల దురవస్థలు కన్నులగట్టినట్లు వర్ణింపబడినవి. ఒక్కపద్యము విన్నను వజ్రమునంటి హృదయమైనను వడగండ్లవలె కరిగిపోవును. ఇంత కరుణరసప్రధానమగు గ్రంథము ఆంధ్రభాషలోలేదు. శైలిమధురము, కరుణరసప్రధానము కన్యాశుల్కము వరశుల్కము బాల్యవివాహము వృద్ధవివాహము. విషమవివాహాదులవల్ల మూడు కీడులను దేటతెల్లముగా దెలుపుచు నీతిబోధకమై విలసిల్లు హృద్యములగు పద్యములు.

వెల 0—5—0

---

# వైజయంతీవిలాసము

అను

విప్రనారాయణ చరిత్రము.

నీతిబోధకముగునటుల సారంగు తమ్మయామాత్యునిచే రచియింపబడినది. వేశ్యాసంపర్కమువల్ల యెట్టివారికి నయినను ననర్థముల పాలగుదురని తేటతెల్లముగా వ్రాయబడినది. శృంగారమయిన వర్ణములతో చక్కనిపద్యములుగలది.

వెల 0—8—0

## కర్రా అచ్చయ్య అండ్ సన్సు

బుక్ సెల్లర్సు,

రాజమండ్రి.



# మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | TPLA130B145 |
| పుస్తకం పేరు | సంగీత జయంత జయపాలము |
| తారీఖు | 30/10/24 |
| ముందు అట్ట | NO |
| వెనుక అట్ట | NO |
| మొత్తం పేజీలు | 69 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | NO |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | Habeeba |
| పేజీలు విడదీసినది | Sowmya |
| స్కాన్ చేసినది | Susmitha |
| పరీక్ష చేసినది | THASIN |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |